జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 23, నవంబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

● కొడం'ఘోల్లు'

# రేవంత్ సొంత ఊరి మాజీ సర్పంచ్ బలవన్మరణం

- కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య
- రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి దౌర్జన్యమే కారణమంటూ సూసైడ్ నోట్
- తన ఇంటికి సీఎం సోదరులు అడ్డుగా గోడకట్టారని ఆవేదన
- పశువుల దవాఖానా పేరుతో దారిలేకుండా గోడ కట్టడంతో ఆత్మహత్య
- రెండుసార్లు కొండారెడ్డిపల్లి సర్పంచ్‌గా పనిచేసిన సాయిరెడ్డి
- పురుగులమందు తాగి బలవన్మరణం
- సీఎం సోదరులే కారణమంటూ మరణవాంగూల్మం
- సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న సాయిరెడ్డి సూసైడ్‌నోట్
- ఇది రేవంత్ సోదరుల హత్యేనన్న కేటీఆర్
- సూసైడ్‌నోట్ ఆధారంగా రేవంత్ సోదరులపై కేసు పెట్టాలని బీఆర్ఎస్ నేతల డిమాండ్
- తాజాగా కొడంగల్‌లో ఫార్మా కంపెనీల భూసేకరణను అడ్డుకున్న గ్రామస్తులు
- సీఎం సోదరులు తమను బెదిరిస్తున్నారంటూ ఢిల్లీకి వెళ్లి గళమెత్తిన బాధితులు
- ఇప్పుడు మళ్లీ రేవంత్ సొంత గ్రామ మాజీ సర్పంచ్ సైతం రేవంత్ సోదరుల వేధింపులతోనే ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ బలవన్మరణం
- నిన్న కొడంగల్.. నేడు కొండారెడ్డిపల్లి

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి చిక్కుల్లో పడ్డారు. ఆయన బలమైన కోట అయిన కొడంగల్‌లో, రేవంత్‌కు వ్యతిరేక పవనాలు వీస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలే ఆయన సొంత కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో.. ఫార్మా కంపెనీలకు భూసేకరణను అడ్డుకున్న రైతులు, జిల్లాకలెక్టర్‌పై తిరుగుబాటు చేసిన ఫలితంగా వారంతా జైల్లో ఉన్న నే పథ్యంలో.. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్, వృద్ధుడైన పాముకుంట్ల




సాయిరెడ్డి (85)బలవన్మరణానికి పాల్పడిన వైనం సంచలనం సృష్టించింది.

తన చావుకు సీఎం రేవంత్‌రెడ్డి సోదరులే కారణమంటూ, ఆయన రాసిన సూసైడ్‌నోట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీలకు భూసేకరణ, తాజాగా మాజీ సర్పంచ్ బలవన్మరణం రెండు అంశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి సోదరులే కేంద్రబిందువులన్న ఆరోపణలు వెల్లువెత్తడం ప్రస్తావనార్హం. దానికి తోడు రేవంత్‌రెడ్డి సోదరులపై బీఆర్ఎస్, బీజేపీ తరచూ ఆరోపణాస్త్రాలు సంధించడం రేవంత్‌కు రాజకీయంగా ఇబ్బందికరంగా పరిణమించింది.

సీఎం రేవంత్‌రెడ్డికి బ్రద ర్స్ స్ట్రోక్ పెరుగుతోంది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజవర్గం లగచర్లలో, ఫార్మాకంపెనీలకు భూసేకరణను నియోజక వర్గ రైతులు అడ్డుకుంటున్నారు. వారిలో గిరిజనులే ఎక్కువగా ఉండటం ప్రస్తావనార్హం. తమ పొలాలు ఇచ్చేది లేదంటూ అడ్డం తిరుగుతున్నారు. ఈ క్రమంలో అక్కడికి ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్‌పై రైతులు తిరుగుబాటు చేసి,



ఆయనపై చేసు చేసుకున్న వైనం తెలంగాణను ఉలిక్కిపడేలా చేసింది.

ఫలితంగా డజన్ల మంది గిరిజన రైతులను అరెస్టు చేసి, జైలుకు పంపిన వైనంపై ఇంకా చర్చ జరుగుతూనే ఉంది. ఈ ఘటనకు కారకుడిగా అనుమానిస్తున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్టు చేసి, జైలుకు పంపిన విషయం తెలిసిందే. బీజేపీ ఎంపి డికె అరుణను అడ్డుకున్న పోలీసులు, సీఎం రేవంత్ సోదరులను మాత్రం ఎస్కార్టు ఇచ్చి పంపించడాన్ని బీజేపీ రచ్చ మిగతా.. 2లో

## డిసెంబర్ 1 నుంచి నేను కూడా గేర్ మార్చుతా...

- వెల్త్, హెల్త్, హ్యాపీనెస్
- ఇదే స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్
- 5వ సారి కూడా అసెంబ్లీకి సీఎంగా వస్తా
- విజన్ 5.0 తీసుకొస్తాం
- సమాచారం వల్ల చాలా లాభాలు
- ఎంత డబ్బులున్నాయో కాదు. ఎంత డేటా ఉందనేది చూసుకోవాలి
- పది సూత్రాలతో విజన్ రూపకల్పన, 17 లక్షల మంది భాగస్వామ్యం
- మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ నిత్యం జరగాలి
- పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధి, ఉపాధి కల్పనే లక్ష్యం
- పెట్టుబడి ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం
- అదానీ అంశంలో వాస్తవాలు బయటికొస్తే ఏం చేయాలో నిర్ణయిస్తాం
- గత పాలకులు ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారు
- చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు చేశారు
- రౌడీ రాజకీయాలు చేస్తామంటే పెట్టుబడిదారులు రాష్ట్రానికి రారు
- టీమ్ లీడర్‌గా రాష్ట్రాన్ని ముందుండి నడిపిస్తా
- అదానీ అంశంలో తగిన విధంగా స్పందిస్తాం
- స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రసంగం



అమరావతి,మహానాడు:

ఏపీ అభివృద్ధికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ - 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. WHH (వెల్త్, హెల్త్, హ్యాపీ) విధానంతో ఈ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. 1999లోనే విజన్ 2020కి రూపకల్పన చేశాం. 1995లో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఖజానా ఖాళీగా ఉంది. నాడు రూపొందించిన విజన్ తోనే హైదరాబాద్ సంపద సృష్టి కేంద్రంగా మారింది. నేడు స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్‌కు పునాది వేస్తున్నాం. ఈ విజన్‌ను దుర్మార్గులు వస్తే తప్ప ఎవరైనా కొనసాగిస్తారు. రాష్ట్రానికి పెట్టుబడులు కావాలంటే శాంతిభద్రతలు కావాలి. అభద్రతా భావాన్ని ప్రేరేపిస్తే పెట్టుబడిదారులు కూడా రాష్ట్రానికి రావాలా వద్దా అని ఆలోచిస్తారు.

నేను రాజకీయాల్లోకి వచ్చింది ప్రజల కోసం, స్వార్థం కోసం కాదు. స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు అవుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని మోదీ కూడా వికసిత్ భారత్-2047 విజన్ డాక్యుమెంట్ ప్రకటించారు. మనం స్వర్ణాంధ్రప్రదేశ్ -2047తో ముందుకెళ్తున్నాం. ఎమ్మెల్యేలు కూడా నియోజకవర్గ స్థాయిలో అభి వృద్ధికి విజన్ రూపొందించుకోవాలి. ప్రజలకు మీరు సేవ చేస్తే వారు మీతోనే ఉంటారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్‌లో వెల్తీ, హెల్తీ, హ్యాపీ మూడింటికి ప్రాధాన్యం ఉంటుంది. సంపద సృష్టిస్తేనే వ్యక్తిగత, రాష్ట్ర ఆదాయం వస్తుంది. ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా చేయ గలం. ఎవరికి ఇబ్బంది వచ్చినా పూర్తిగా ఆదు కునే బాధ్యత తీసుకుంటాం. శాంతిభద్రతలు, ప్రశాంత వాతావరణం ఉంటేనే హ్యాపీనెస్ వస్తుంది. గ్లోబల్ థింకర్స్ గా తెలుగువారు ఉన్నారు. అతిపెద్ద 5వ ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఉంది. 2047కి అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండేందుకు వికసిత్ భారత్ విజన్‌ను ప్రధాని రూపొందించారు.

రాష్ట్రాలు అభివృద్ధి అయితేనే.. దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలను దూరదృష్టితో ఆలోచిస్తుంది. ఇప్పటి వరకు 5 సార్లు ఈ విజన్ డాక్యుమెంట్ పై పారిశ్రామిక వేత్తలు, ప్రజలతో మాట్లాడాం. మిగతా.. 2లో

## ఏపీ అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల సెల్ఫీ

అమరావతి, మహానాడు:

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదినం సందర్భంగా వేడుకలు.కేక్ కట్ చేసిన ప్రశాంతిరెడ్డి.. శుభాకాంక్షలు తెలిపిన ఇతర మహిళా ఎమ్మెల్యేలు. వేడుకల అనంతరం అందరినీ తన ఫోన్‌తో సెల్ఫీ తీసిన హెూం మంత్రి అనిత.





03

దమ్ముంటే జగన్ చేసిన ఒప్పందాలన్నీ రద్దు చేయండి



03

వనవాసి అయినా నగరవాసి అయినా మొదట మనం భారత వాసులం



08

త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు తెలంగాణ జాగృతి నివేదిక



04

అదానీపై అమెరికాలో కేసు వేసిన లాయర్ కథ ఇదీ!




03

డ్రగ్స్, గంజాయి కట్టడికి నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్లు



04

ఒక్కొక్క మహిళకు కాంగ్రెస్ బాకీ 27,500 రూపాయలు

## 'రాప్తాడు' అభివృద్ధికి సహకరించండి

- మంత్రులను కలిసి విన్నపాలు అందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

అమరావతి, మహానాడు:

రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే పరిటాల సునీత రెండో రోజు నారా లోకేష్ బాబు తో పాటు పలువురు మంత్రులను కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె శుక్రవారం మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓఎస్డీని కలిశారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో ప్రకాష్ రెడ్డికి సంబంధించిన రాక్రీట్ సంస్థ చేసిన దోపిడీ, పింఛన్లు, రేషన్ కార్డుల తొలగింపు, భూ అక్రమాలు వంటి వాటి గురించి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై కచ్చితంగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కలిసి వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వడంతో పాటు 10 ఎకరాలు ఉన్న రైతులకు కూడా 90 శాతం సబ్సిడీ డ్రిప్ మంజూరు



చేయాలన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సబ్సిడీలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో తెలుగు దేశం పార్టీ(టీడీపీ) సానుభూతిపరుల రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని.. నేటికీ అవి పునరుద్ధరించలేదన్నారు. దీని వలన చాలా మంది పార్టీ సానుభూతి పరులు నష్టపోతున్నార న్నారు. కొత్త పథకాలకు కూడా అర్హత కోల్పో తున్నారని వివరించారు. మిగతా.. 2లో

## ఐఏఎంసీ సేవలను అందరి దరికి చేర్చండి

- కామన్వెల్త్ మెడ్-ఆర్బ్ కాన్ఫరెన్స్- 2024 సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కొత్త కార్యక్రమాలతో టెక్నాలజీలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోంది. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం కామన్ వెల్త్ మెడ్-ఆర్బ్ కాన్ఫరెన్స్-2024 సదస్సులో మాట్లాడారు. భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారింది. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి, వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే...

మధ్యవర్తిత్వం, చర్చల ద్వారా వీలైనంత త్వరగా సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవాలి. అలా చేయడం వల్ల వివాదంలో చిక్కుకున్న ఇరువర్గలకూ ఉపయోగకరంగా ఉంటుంది. అందుకు కృషి చేస్తున్న ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ నిర్వాహకులను అభినందిస్తున్నా. మీడియేషన్, ఆర్బిట్రేషన్‌ను సమన్వయం చేస్తే సమస్యలు, వివాదాలను వీలైనంత వేగంగా పరిష్కరించొచ్చు.




ఐఏఎంసీ(ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్) అనేది తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు.... దేశం మొత్తానికి ఈ సెంటర్ ఉపయోగపడుతుంది. దీనిని గ్లోబల్ ఇన్వెస్టర్స్‌కు, సంపన్న పారిశ్రామిక వేత్తలకు మాత్రమే పరిమితం చేయొద్దు.. కామన్ మ్యాన్‌కు, చిన్న సంస్థలకు కూడా దీని సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. లండన్, సింగపూర్ తర్వాత ఆర్బిట్రేషన్ మ్యాప్‌లో హైదరాబాద్ నగరం ఉండటం గర్వకారణం. ఆర్బిట్రేషన్ సేవలను పేదలకు అందుబాటులోకి తీసుకురావడంపై మరో సదస్సు నిర్వహించాలని కోరుతున్నా.

## అదానీతో రేవంత్ దందాను

# రాహుల్ సమర్థిస్తున్నారా?

- రేవంత్ రెడ్డి ఇంట్లో 4 గంటల పాటు అదానీ సమావేశం
- కాంగ్రెస్ హైకమాండ్ ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పేట్ వేశారా?
- అదానీ వ్యాపార విస్తరణ తెలంగాణలో ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్ కు తెలియదా?
- రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ ఈ ఒప్పందాలకు మద్దతిస్తున్నాడా?
- 100 కోట్ల అదానీ విరాళం రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? తెలియకుండా తీసుకున్నారా?
- అదానీతో కుదిరిన ఒప్పందాలను ఎందుకు రద్దు చేయటం లేదు?
- కోహినూర్ హెూటల్‌లో అదానీతో మంత్రి పొంగులేటి సమావేశం గురించి కూడా వివరణ ఇవ్వాలి
- అదానీ విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్నది బీజేపీకి సమ్మతమేనా?
- అదానీకి డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు కుట్ర
- తెలంగాణ డిస్కంలు అదానీకి అప్పగించేందుకు ఓల్డ్ సిటీ బిల్లుల వసూళ్ల డ్రామా
- రాహుల్, రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు



హైదరాబాద్,మహానాడు:

అదానీ బండారం మళ్లీ అంతర్జాతీయంగా బయటపడింది. ఆఫ్రికా సహా దేశంలో ఆయన వ్యవహారంపై ప్రకంపనలు మొదలయ్యాయి. అదానీ పై కేసు పెట్టాలని, జేపీసీ వేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ ప్రధాని మోదీ పట్టించుకోలేదు. అదానీ కంపెనీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు రెండుసార్లు బయటపడింది. అమెరికాలో ఓ కోర్టు అదానీ సంస్థ లంచాలు ఇచ్చినట్లు తీర్పు చెప్పింది. గతంలో హిండెన్ బర్గ్ అనే సంస్థ కూడా అవకతవకలు జరిగినట్లు చెప్పింది. అదానీ అంశం కారణంగా మిగతా.. 8లో

## బోనస్‌ను కాంగ్రెస్ బోగస్ చేసింది

- రైతులకు సాయం చేయడానికి ఎందుకు ఈ ప్రభుత్వానికి ఇబ్బంది?
- పత్తి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి
- రాష్ట్రంలో పత్తి రైతులకు మద్దతు ధర రావడం లేదు
- ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా?
- ఖమ్మం పర్యటనలో భాగంగా ఖమ్మం పత్తి మార్కెట్ సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి.
- మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్, పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ కమల్ రాజ్, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఖమ్మం జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖమ్మం,మహానాడు:

రాష్ట్రంలో అతిపెద్ద మార్కెట్లో ఒకటైన ఖమ్మం పత్తి మార్కెట్‌ను సందర్శించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రైతుల పరిస్థితి దారుణంగా మారింది. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. పత్తికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఆ బోనస్‌ను బోగస్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కనీసం మద్దతు ధర వచ్చే పరిస్థితి కూడా లేదు. మార్కెట్ సెక్రటరీ ఇచ్చిన లెక్కల ప్రకారం రూ.6,500 మద్దతు ధర దాటడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, కనీసం మద్దతు ధరకు కూడా పండించలేని పరిస్థితి ఉంది రూ.500 బోనస్ దేవుడు



ఎరుగు, కానీ మద్దతు ధరకు వెయ్యి రూపాయలు రైతు నష్టపోతున్నారు. రైతులకు సాయం చేయడానికి ఎందుకు ఈ ప్రభుత్వానికి ఇబ్బంది?

రైతులను ఆదుకోలేదు, వ్యవసాయ కూలీలను ఆదుకోలేదు, ఏ ఒక్క వర్గాన్నీ ఆదుకోలేదు. పత్తి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడింది. పత్తి మద్దతు ధర రూ.7,500 ఉండాల్సి ఉండగా, కేవలం రూ.6,500 మాత్రమే రైతులకు అందిస్తున్నారు. ఇవి మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఇచ్చిన లెక్కలే. ఖమ్మం పత్తి మార్కెట్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి. శంకర్ రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా పత్తి రైతులకు మద్దతు ధర రావడం లేదు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

2

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 23, నవంబర్ 2024 ||




ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టీడీపీ పార్లమెంట్ పార్టీ మీటింగ్. హాజరైన ఎంపీలు. పార్లమెంట్ సమావేశాలపై చర్చ.

## బోనస్‌ను కాంగ్రెస్ బోగస్ చేసింది

మొదటి పేజీ తరువాయి..

ఉన్నప్పుడు, 2021లో రూ.11,000కు పత్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం. రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు.

మిర్చి రైతులను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రూ.15,000 రైతు భరోసాను ఇవ్వమని మోసం చేశారు. రూ.15,000 కౌలు రైతులకు ఇస్తామని మోసం చేశారు. రూ.12,000 రైతు



కూలీలకు ఇస్తామని మోసం చేశారు. రూ.500 బోనస్ ఇస్తామని కూడా మోసం చేశారు.

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరు పైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసం పనిచేయడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరగం వడ్లు ఖమ్మం జిల్లాలో పండితే, ఇప్పటివరకు 19 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా అని అడుగుతున్నాను. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైంది.

సీసీఐ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం పెట్టామని చెబుతున్నా, వాస్తవానికి సీసీఐ కేంద్రాలు కనబడడం లేదు. పత్తి సీసీఐ కేంద్రాల్లో 7,000 మెట్రిక్ టన్నులు కొంటే, మార్కెట్లో 15,000 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు జరిగింది. ముఖ్యమంత్రి పత్తి కొనుగోలుపై సమీక్ష చేయడం లేదు. ముఖ్యమంత్రి గారు మద్యం అమ్మకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, కానీ పత్తి వరి కొనుగోళ్లపై సమీక్ష చేయడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకపోతే, ఎవరికి మెమోలు జారీ చేయడం లేదు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారేమో? ఈరోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## 'రాప్తాడు' అభివృద్ధికి సహకరించండి

మొదటి పేజీ తరువాయి..

రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి ఆత్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాలకు భవనాలు మంజూరు చేయాలన్నారు. డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఓఎస్డీని కలిశారు. పండమేరు బ్రిడ్జి నిర్మాణానికి 1.8 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాలకు రోడ్లు మంజూరు, పెండింగ్ లో ఉన్న మంచినీటి పథకాల అంశాల గురించి వివరించారు. వీటిన్నింటిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు.

## 'జల్ జీవన్ మిషన్' విజయవంతానికి కృషి

### - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో దినకర్ భేటీ



**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ పథకం విజయవంతానికి కృషి చేస్తున్నట్టు 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ఆయన కార్యాలయంలో కలిసి, చర్చించినట్టు మీడియాకు చెప్పారు. 2019 – 24 వైసీపీ సర్కారు పాలనలో ఈ పథకం ఎలా నిర్వీర్యం అయింది... ఇప్పుడు ఆ తప్పులను సరిదిద్ది ఎటువంటి ప్రణాళికలు వేయాలన్న అంశాలపై డిప్యూటీ సీఎంతో చర్చించినట్టు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోని ప్రతి గృహానికి మంచినీరు కుళాయి ద్వారా అందించడానికి తయారు చేసిన ప్రణాళికపైన చర్చించామన్నారు. అదే విధంగా స్వర్ణాంధ్ర సాధనకు అడుగులు వేసే క్రమంలో కార్యాచరణ ఏవిధంగా ఉండాలో చర్చించినట్టు పేర్కొన్నారు.



పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన విషయాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టుల ప్రస్తావన తదితర అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంపీలు బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జరిగింది.



**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి వేర్వేరుగా సమావేశమయ్యారు. పంచాయతీరాజ్, అటవీ శాఖలకు సంబంధించిన అంశాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.**



# డిసెంబర్ 1 నుంచి నేను కూడా గేర్ మార్చుతా...

మొదటి పేజీ తరువాయి..

త్వరలోనే దీన్ని ప్రారంభిస్తాం. 464 మండలాలు, 106 మున్సిపాలిటీలు, 1.18 కోట్ల మంది ప్రజలతో మాట్లాడి, 10,078 సమావేశాలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, విద్యార్థులను అందరినీ భాగస్వాములను చేశాం. మొత్తంగా 17 లక్షల మంది విజన్ కు వారి అభిప్రాయాలు తెలిపారు.

అందులో 56 శాతం మంది మహిళలు స్పందించారు. 28 శాతం మంది విద్యార్థులు, యువత, 17 శాతం రైతులు, 5 శాతం సీనియర్ సిటిజన్స్ సూచనలు ఇచ్చారు. దేశంలో ఎన్నో విజన్లు తయారు చేశారు గానీ 17 లక్షల మంది భాగస్వాములు కావడం ఇదే ప్రథమం. 10 ప్రధాన సూత్రాలతో ముందుకెళ్తున్నాం. దీనిపైనే మన ఆర్థికవ్యవస్థ, భవిష్యత్ ఆధారపడి ఉంది.

పేదరిక నిర్మూలన, ఉద్యోగాలు, స్కిల్స్ %ు% మానవ వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ, వ్యవసాయంలో టెక్నాలజీ, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, విద్యుత్-ఇంధనాల ఖర్చు తగ్గింపు, ఉత్పత్తిని పెంచడం, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్నాలజీ సూత్రాలతో ముందుకెళ్తున్నాం.

పేదరిక నిర్మూలనకు ఏం చేయాలో ఆలోచిస్తున్నాం. 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పించడమే ఈ విజన్ ప్రకారం బాధ్యత తీసుకుంటాం.

మానవ వనరుల అభివృద్ధి జరగాలి. అందరికీ తిండి పెట్టే రైతులు కష్టాల్లో ఉన్నారు. రైతుల పెట్టుబడి వ్యయం తగ్గిస్తాం. అందరిలో గౌరవంగా ఉండేలా చేస్తాం. టెక్నాలజీ ప్రోత్సహించి రైతులను ఆదుకుంటాం. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్‌లో మన దేశం చేసే వ్యయం 14 శాతంగా ఉంది.

భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గుతుంది. ఎలక్ట్రిక్ వెహికల్ వినియోగం పెరుగుతుంది. మన ఉత్పత్తులకు బ్రాండ్ లేకపోవడం వల్ల అదనపు ఆదాయం రావడం లేదు. ఏపీలో తయారయ్యే ప్రతి వస్తువుకు బ్రాండ్ తీసుకొస్తాం. ఇప్పటికీ దోమల వల్ల మలేరియా, డెంగ్యూతో ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాలు అశుభ్రంగా ఉండటంతో రోగాలు వస్తున్నాయి. అందుకే స్వచ్ఛాంధ్రగా మార్చేందుకు పని చేస్తాం.

నేను నిత్య విద్యార్థిని...మీరు చెప్పేవి విని తెలుసుకుని వాటిని అమలు చేస్తాం. పీ4 విధానంతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది. ఉన్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 10 శాతం మందిని దత్తత తీసుకోవాలని కోరుతున్నాను. ప్రజల దయవల్ల మనం ఇక్కడిదాకా వచ్చాం. ప్రజల దయ వల్ల పరిశ్రమదారులు పెద్దవాళ్లు అయ్యారు. ఈ నేపథ్యంలో పేదల గురించి ఆలోచించాల్సి ఉంది. ప్రజలే దేశానికి పెద్ద ఆస్తి. ఏ దేశంలో లేని విధంగా మనకు మానవ వనరులు ఉన్నాయి.

లక్షల కోట్లు సంపాదించేవారున్నారు. మూడు పూటలా తిండిలేక అల్లాడుతున్నవారున్నారు. అందుకే ఆర్థిక అసమానతలు తగ్గించాల్సి ఉంది. ఈ కార్యక్రమాల్లో భాగస్వాములైన గౌరవించాల్సి ఉంది. అందరికీ ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేయాలి. బాగా చదువుకున్న వాళ్లు చదువుకు తగ్గ ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి స్థలం, నీటి వసతి, 24 గంటలూ విద్యుత్, క్లీన్ ఎనర్జీ, సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, డిజిటల్ కనెక్టివిటీ ఉండాలి.

పేదలకు సూర్యఘర్ కింద సబ్సిడీలో సోలార్ ఏర్పాటు చేస్తాం. దీని వల్ల విద్యుత్ ఛార్జీలు తగ్గే అవకాశం ఉంటుంది. ఒక కుటుంబానికి ఏం కావాలో కుటుంబాన్ని యూనిట్ గా పెట్టుకుని పైకి తీసుకొస్తాం. ఒక కుటుంబం – ఒక ఎంట్రపెన్యూర్ మన లక్ష్యం. ప్రతి కుటుంబానికి సోషల్ సెక్యూరిటీ ఉండాలి. అందరికీ ఆదాయం పెరిగే మార్గం చూపిస్తాం. అందరికీ ఆరోగ్యం, ఎడ్యుకేషన్, స్కిల్స్ కూడా అందేలా ఏర్పాటు చేస్తాం.

ఏ దేశానికి లేని విధంగా మనకు వారసత్వం ఉంది. కుటుంబ విలువల గురించి అందరికీ తెలియాలి. ఆర్థిక, కుటుంబ భద్రత ఉండాలి. నేను 53 రోజులు జైల్లో ఉంటే నన్ను కలిసేందుకు నా కుటుంబ సభ్యులకు చట్టం అవకాశం ఇచ్చింది. కష్టకాలంలో ఉంటే అండగా ఉండేది కుటుంబమే. ఇంట్లో అందరికీ పనుంటే సంతోషంగా ఉంటాం. శక్తికి తగ్గ పని కల్పించడం మన బాధ్యత. ప్రపంచ స్థాయి ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఒక్కరిలో నైపుణ్యం తీసుకురావడం, ఉన్న నైపుణ్యాన్ని మెరుగుపరుస్తాం.

దేశంలో చాలా రాష్ట్రాల్లో కుల గణన చేపడితే మనం నైపుణ్య గణన చేపట్టాం. ఎవరికి నచ్చిన సమయంలో వారు పని చేసుకునే విధానం కూడా ఇప్పుడు వచ్చింది. ఇంట్లో కూర్చుని పని చేసుకునే విధానం కూడా వచ్చింది. నైబర్ హుడ్ వర్కింగ్ విధానం తీసుకొచ్చేందుకు ఆలోచిస్తున్నాం. వర్క్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేస్తే వారికి నచ్చినన్ని రోజులు అక్కడే చేయవచ్చు. త్వరలోనే ఈ పాలసీ తెస్తాం. వైట్ కాలర్, బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పిస్తాం.

ఎంఎస్ఎంఈలలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తాం. ఉమెన్ ఆంట్రప్రెన్యూర్స్ ను కూడా ప్రమోట్ చేస్తాం. 20 లక్షల మందకి ఉద్యోగాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నాం. ఏ ప్రోత్సాహకం ఇచ్చినా ఉద్యోగితను కల్పించడమే ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. పాపులేషన్ మేనేజ్మెంట్ పైనా శ్రద్ధ పెట్టాల్సి ఉంది. దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు కూడా చేపడతాం. కరికులమ్‌ను భవిష్యత్‌కు అనుగుణంగా మార్చుతాం.

నీటి సంరక్షణ ముఖ్యం. ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీళ్లు అందించాలి. పరిశ్రమలకు కూడా నీరు అందించాల్సి ఉంటుంది. సుస్థిరంగా నీటి సరఫరా జరగాలి. గోదావరి నుంచి బనకచర్లకు నీటిని తీసుకెళ్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. నదుల అనుసంధానం, పోలవరం పూర్తైతే రాష్ట్రానికి తిరుగుండదు. రైతుల ఆదాయం పెంచాలి. రుణాలు సులభతరం చేయాలి. టెక్నాలజీ అందించి పెట్టుబడి తగ్గించాలి. హార్టికల్చర్‌లో 20 శాతం మేర ఉత్పత్తులు పాడవుతున్నాయి. దీన్ని నివారించాల్సి ఉంది.

ప్రకృతి సాగు చేపట్టిన దగ్గర నష్టం కూడా తక్కువ వాటిల్లింది. ఆక్వా, హార్టి కల్చర్‌ను పెద్దఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. డీప్ టెక్నాలజీ ద్వారా ఏఐ, డ్రోన్స్, రోబోటిక్స్ టెక్నాలజీ అందించాల్సి ఉంది. ఎక్కడ దోమ, తెగులు ఉందో అక్కడే పిచికారీ చేయాల్సి ఉంది. దీని వల్ల మందుల వృధాను తగ్గించవచ్చు. గ్లోబల్ మార్కెట్ హబ్‌గా రాష్ట్రం తయారవుతుంది. మన ఆక్వా ఉత్పత్తులు ప్రపంచమంతా ఎగుమతి అవుతున్నాయి.

హార్టీకల్చర్ రంగంలోనూ రాష్ట్రం హబ్‌గా మారుతుంది. మామిడి, అరటి, మిర్చి, కాఫీ, నూనె గింజలకు ప్రత్యేక హబ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూడాల్సి ఉంది. రోడ్లు సరిగా లేవు, భయంకరంగా గుంతలు ఉన్నాయి. అవి సరిదిద్దాల్సి ఉంది. మెగా పోర్టులు, పోర్టులతో రహదారులను అనుసంధానం చేయాల్సి ఉంది. ఇప్పటికే 3 అంతర్జాతీయ ఎయిర్ పోర్టులు ఉన్నాయి. అవసరమైనన్ని ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేసుకుంటే రవాణా సౌకర్యం పెరుగుతుంది.

2 కోస్టల్ ఎకనామిక్ జోన్స్ కూడా ఏర్పాటు చేస్తాం. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీల ద్వారా గ్రీన్ ఎనర్జీ ద్వారా ముందుకెళ్లొచ్చు. ఎన్టీపీసీ-ఏజీజెన్కో కలిసి రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చాయి. విశాఖలో మోదీ శంకుస్థాపన చేస్తారు. ఏపీని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తయారు చేయాల్సి ఉంది. వాతావరణ మార్పులతో వర్షాలు సరిగా పడటం లేదు. వేడి పెరిగిపోతుంది. ఇవన్నీ బ్యాలెన్స్ చేయాలంటే గ్రీన్ ఎనర్జీ అవసరం. స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్ఛ ఆంధ్రాను ప్రమోట్ చేస్తాం. ఒకప్పుడు ఆడబిడ్డలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడేవారు. అవమానపడేవారు. ఆత్మగౌరవం పేరుతో ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించాం.

స్వచ్ఛభారత్-స్వచ్ఛాంధ్ర మనందరి కల. స్వచ్ఛాంధ్ర విధానాన్ని ఉద్యమంలా తీసుకెళ్తాం. మోసాలు, బెదిరింపులు చేస్తే పర్యాటకులు, పారిశ్రామికవేత్తలు రారు. నమ్మకం కలిగించేలా అంతా వ్యవహరించాలి. ఒకప్పుడు అక్షరాస్యత గురించి మాట్లాడేవారు. కానీ ఇప్పుడు టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాం. సమాచారం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఎంత డబ్బులున్నాయో కాదు. ఎంత డేటా ఉందనేది చూసుకోవాలి. ఐఐటీ చెన్నై కూడా ఏపీలో డీప్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తామని చెప్పింది.

రాబోయే రోజుల్లో అగ్రిటెక్, మెడిటెక్, పవర్ టెక్ రావాలి. 20 మంది చేసే పనిని ఒక డ్రోన్ చేస్తుంది. షాపు యజమాని ఏది చెప్తే రైతులు ఆ మందు కొట్టి అప్పుల పాలవుతున్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలి. సీనియర్ సిటిజన్స్ కు కూడా ఎస్.హెచ్.జీ గ్రూపులు పెట్టి ఆర్థికంగా అభివృద్ధి చేయాల్సి ఉంది. విజన్ ఫ్రేమ్ వర్క్ కోసం 12 స్ట్రాటజిక్ థీమ్స్ తీసుకొస్తాం. టూరిజంపై 4 శాతం జీఎస్డీపీ ఉంది. 2047 నాటికి 20 శాతానికి పెరుగుతుంది.

భూ ఆక్రమణలు నిరోధించేందుకు ల్యాండ్ గ్రాంబింగ్ యాక్ట్ తెస్తున్నాం. దీనిపై త్వరలోనే సదస్సులు నిర్వహిస్తాం. 2047 నాటికి జనాభా 5.8 కోట్లు, అక్షరాస్యతను 100 శాతం, జీఎస్డీపీ 2.4 ట్రిలియన్ డాలర్లకు పెంపు, సగటు జీవన ప్రమాణం 85 ఏళ్లకు పెంచడం, తలసరి జీఎస్డీపీని 42 వేల డాలర్లకు పెంచడం, పట్టణీకరణ 60 శాతం, నిరుద్యోగిత రేటును 2 శాతానికి తగ్గించడం, ఎగుమతులు 450 బిలియన్ డాలర్లకు పెంచడం స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో లక్ష్యంగా పెట్టుకున్నాం.

పబ్లిక్ పాలసీలు ప్రజల జీవితాలను మార్చుతాయి. ఇప్పటికే ఇసుక, లిక్కర్, ఏపీ ఇండస్ట్రియల్ డెవలెప్మెంట్ పాలసీ, ఏపీ ఎంఎస్ఎంఈ అండ్ ఎంట్రపెన్యూర్షిప్ డెవలెప్మెంట్ పాలసీ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ, ఏపీ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, టూరిజం పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, డ్రోన్ పాలసీ, న్యూ వాటర్ పాలసీ, స్కిల్ డెవలెప్మెంట్ పాలసీ, స్ట్రాపింగ్ ఆఫ్ టు చైల్డ్ నార్మ్స్ పాలసీలను తెచ్చాం.

ఈ పాలసీల ప్రభావం అప్పుడే కనబడుతోంది. ఏపీఐఐసీ ద్వారా భూమి కేటాయిస్తే రూ.3,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 9,573 మందికి ఉద్యోగాలు వస్తాయి. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్ ను స్ట్రీమ్ లైన్ చేయడం ద్వారా రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు వచ్చి 30 వేల మందికి, ఎస్ఐపీబీ ద్వారా రూ.73 వేల కోట్ల పెట్టుబడులతో 27,891 మందికి, ఎస్ఐపీబీ ఎనర్జీ రంగంలో రూ.11,900 కోట్లతో 6,075 మంది, ఎన్టీపీసీ రూ.1,81,000 కోట్ల పెట్టుబడి ద్వారా 1,22,500 మందికి, ఎన్.హెచ్.పీసీ ద్వారా రూ.1 లక్ష కోట్లతో 7 వేల మందికి, రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ రూ.65 వేల కోట్ల ద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. మొత్తంగా ఇప్పటికి రూ. 4,38,400 కోట్ల పెట్టబడులకు ఒప్పందాలు జరిగాయి. తద్వారా 4,53,039 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

రాజధాని పనులు : పాత టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలుస్తాం. డిసెంబర్ 15 నుంచి రాజధాని పనులు ప్రారంభిస్తాం. ఎమ్మెల్యేలు, గ్రూప్ డి, గ్రూప్ బి, ఆల్ ఇండియా సర్వీస్, జడ్జీల బంగ్లాలు, హైకోర్టు, అసెంబ్లీ, సెక్రటేరియట్ టవర్లు కూడా మూడేళ్లలోపే పూర్తి చేస్తాం. రూ.50 వేల కోట్ల ప్రాథమిక అంచనాతో పనులు ప్రారంభిస్తాం.కేంద్రం కూడా పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు మంజూరు చేసింది. ఐదేళ్లలో మేము 72 శాతం పనులు పూర్తి చేస్తే గత ప్రభుత్వం కేవలం 3.8 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది.

దయాఫ్రం వాల్ పనులు కూడా 2026 మార్చి నాటికి పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రస్థాయిలో విజన్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. దీంతో పాటు జిల్లా, మండల స్థాయిలోనూ విజన్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. ప్రాథమిక, పారిశ్రామిక, సేవా రంగాల్లో జీఎస్డీపీని పర్యవేక్షిస్తాం.

పాలనలో జవాబుదారీ తనం తీసుకొస్తాం. కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాటికి పరిష్కార మార్గం చూపిస్తాం. అధికారులకు కూడా పిలుపు ఇస్తున్నా. రాష్ట్రం ఐదేళ్ల విధ్వంసంతో తీవ్రంగా నష్టపోయింది. దక్షిణ భారతదేశంలో తక్కువ ఆదాయం, తక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం ఏపీ. మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరుతున్నా.

డిసెంబర్ 1 నుంచి నేను కూడా గేర్ మార్చుతా. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకని చరిత్ర సృష్టించాలి. టీమ్ లీడర్ గా ముందుండి నడిపిస్తా. నేను ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తా. ప్రజలకు మంచి చేస్తే వాళ్లే మళ్లీ గెలిపిస్తారు. నియోజకవర్గాలపై ఎమ్మెల్యేలకు కూడా బాధ్యత ఉంది. నియోజకవర్గాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. మీకు పూర్తిగా సహకరిస్తా. మనం తెచ్చిన 2047 విజన్ ను కూడా సాధ్యం చేస్తాం. రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేశారు. వాటికి వడ్డీలు కట్టాలి. ఆదాయం పెంచి ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సి ఉంది.

అభివృద్ధికి డబ్బులు ఖర్చు చేస్తేనే సంపద వస్తుంది. గత ఐదేళ్లూ మూడు ముక్కలాటలాడి రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఐదేళ్ల సమయాన్ని వృధా చేశారు. పోలవరం పూర్తి చేసి ఉంటే వ్యవసాయం బాగా అభివృద్ధి జరిగేది రైతులు బాగుపడేవారు. రైతులకు కొనుగోలు శక్తి పెరిగితే ఆదాయం పెరిగేది. 2047 విజన్ ను త్వరలోనే ప్రారంభిస్తాం. మారిన పరిస్థితులకు అనుగుణంగా వెర్షన్ లు మారుతుంటాయి. విజన్ 5.0 తీసుకొస్తాం.

అదానీ అంశంలో వాస్తవాలు బయటికొస్తే ఏం చేయాలో నిర్ణయిస్తాం. ఈ అంశాన్ని ప్రస్తావించిడానికి కూడా ఇబ్బంది కరమైన పరిస్థితి కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. అమెరికా కోర్టులో వేసిన చార్జిషీట్ మా దగ్గర ఉంది. చార్జిషీట్ అధ్యయనం చేసి ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటాం.

# రేవంత్ సొంత ఊరి మాజీ సర్పంచ్ బలవన్మరణం

మొదటి పేజీ తరువాయి..

చేసింది. ఈ ఘటన సీఎం రేవంత్ సొంత నియోజకవర్గంలోనే జరగడం, బాధితులను బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి తీసుకువెళ్లి జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్టీ కమిషన్ ఎదుట వారిని హాజరపరచటంతో, లగచర్ల వ్యవహారం ఢిల్లీకి పాకినట్లయింది.

తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో, రెండుసార్లు సర్పంచ్‌గా గెలిచిన సాయిరెడ్డి అనే వృద్ధుడు.. తాను



సీఎం రేవంత్‌రెడ్డి సోదరుల దాష్టీకాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటానని, పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడిన వైనం ఉలిక్కిపడేలా చేసింది. తాను 40 ఏళ్ల క్రితం కట్టుకున్న ఇంటిముందు పశువుల ఆసుపత్రి కట్టడమే కాకుండా, ఇంటికి దారిలేకుండా అడ్డంగా గోడకట్టేందుకు పూనుకున్న వైనం ఆయనను ఆత్మహత్యకు ప్రేరేపించింది.

ఆసుపత్రి నిర్మాణానికి తానెలాంటి అభ్యంతరం చెప్పలేదని, ఇంటికి వెళ్లడానికి వెనకనుంచి స్థలం అడిగానని ఆయన తన లేఖలో వివరించారు. తొలుత దారి ఇస్తామని చెప్పి, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు.. తనపై పార్టీల నిందమోపి ఇంటి దారికి అడ్డంగా గోడ నిర్మించపూనారని వెల్లడించారు.

"నాకు ఇలాంటి పరిస్థితి వస్తుందనుకోలేదు. నా ఇంటికే దారి ఉండదనుకోలేదు. అందుకే బాధతో చనిపోతున్నా"నంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిషయాన్ని సాయిరెడ్డి తన సూసైడ్‌నోట్‌లో స్పష్టం చేశారు. అయితే కొద్దినెలల క్రితం ఒక యూట్యూబ్ చానెల్‌లో.. తమకు వ్యతిరేకంగా మాట్లాడినందుకే, సాయిరెడ్డిపై రేవంత్‌రెడ్డి సోదరులు కక్షకట్టారన్నది బీఆర్ఎస్ ఆరోపణ.

తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామంలో, ఆయన సోదరుల దాష్టీకం వల్ల వృద్ధుడైన మాజీ సర్పంచ్ బలవన్మరణానికి పాల్పడ్డ వైనాన్ని.. బీఆర్ఎస్ బ్రహ్మాస్త్రంగా మలిచి కాంగ్రెస్‌పై సంధించడంతో, అధికార పార్టీ సహజంగా ఆత్మరక్షణలో పడింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దాసోజు శ్రవణ్ తదితర నే తలంతా ఇది సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు చేసిన హత్య అని, సాయిరెడ్డి సూసైడ్



నోట్ ఆధారంగా వారిపై హత్యాయత్న కేసు నమోదు చేయాలన్న డిమాండ్‌కు పదునుపెడుతున్నారు. సీఎం సొంత గ్రామంలో మాజీ సర్పంచ్ ఆత్మహత్య అంశం.. చివరకు ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ, తెలంగాణ రాజకీయ వర్గాల్లో కనిపిస్తోంది.

### అది రేవంత్ సోదరులు చేసిన హత్య: కేటీఆర్

హైదరాబాద్ : సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డిది ఆత్మహత్య కానే కాదు.. ముఖ్యమంత్రి సోదరులు చేసిన హత్యనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పోలీసులు సూసైడ్ నోట్ ఆధారంగా అనుముల బ్రదర్స్ పై కేసు నమోదుచేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రదర్స్ అరాచకాలు తట్టుకోలేక సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. ఇది ఆత్మహత్య కానే కాదు.. ముఖ్యమంత్రి సోదరులు చేసిన హత్య ఇది.

ఆరు నెలల క్రితం ఒక యూట్యూబ్ చానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చారనే కక్షతో.. 40 ఏళ్ల క్రితం కట్టుకున్న ఇంటి ముందు పశువుల దవాఖానాను కట్టడమే కాకుండా.. సీఎం ఆదేశాలతో ఇంటికి దారి కూడా లేకుండా అడ్డంగా గోడ కట్టేందుకు పూనుకోవడంతోనే తీవ్ర మనస్థాపానికి గురై సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

రెండుసార్లు కొండారెడ్డిపల్లికి సర్పంచ్‌గా ఎన్నో సేవలందించిన వ్యక్తిని గౌరవించాల్సింది పోయి, 85 ఏళ్ల వయస్సున్న పెద్దాయన అని కూడా చూడకుండా గత కొన్ని నెలలుగా వేధింపులకు గురిచేయడంతో తట్టుకోలేకే చివరికి పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆత్మహత్యకు ముందు సూసైడ్ నోట్ లో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి బ్రదర్స్ తనపై కక్ష కట్టడం వల్లే చనిపోతున్నానని సాయిరెడ్డి స్పష్టంచేసిన నేపథ్యంలో.. దీనికి సీఎం రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలి. పోలీసులు సూసైడ్ నోట్ ఆధారంగా కేసు నమోదుచేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇటీవల సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గిరిజన ఆడబిడ్డలపై దమనకాండను దేశం మరిచిపోకముందే.. సీఎం సొంత గ్రామంలో మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చూస్తుంటే.. రాష్ట్రంలో సీఎం, ఆయన సోదరుల అరచకాలకు అంతేలేకుండా పోయిందని స్పష్టమవుతోంది. ఇది ప్రజాపాలన కాదు.. అరాచక పాలన, నియంత పాలన, దుర్మార్గపు పాలన అని కేటీఆర్ మండిపడ్డారు

### రేవంత్ అన్నదమ్ములపై హత్యా నేరం పెట్టాలి: హరీశ్ రావు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఇది తనను కలచివేసిందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సాక్షాత్తు సీఎం సొంత గ్రామంలో ఉన్న దారుణ పరిస్థితికి సాయిరెడ్డి ఆత్మహత్య నిదర్శనమని పేర్కొన్నారు.

"రేవంత్... నీ సొంత గ్రామ మాజీ సర్పంచ్ ను ఆత్మహత్యకు ఉసిగొల్పిన వాళ్లపై చట్టరీత్యా చర్యలకు సిద్ధమా? మీ అన్నదమ్ముల అరాచకాలు శృతి మించాయనడానికి ఇది నిదర్శనం కాదా? సాయిరెడ్డి మృతికి కారణమైన మీ అన్నదమ్ములపై చట్టరీత్యా హత్యా నేరం పెట్టాలి" అని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ రాసిన సూసైడ్ నోట్ ను ఆయన ట్వీట్‌లో జత చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 23, నవంబర్ 2024

## 8 కీలక బిల్లులకు ఏపీ శాసనమండలి ఆమోదం

- మండలి నిరవధిక వాయిదా
- చెత్త పన్ను చట్టాన్ని రద్దు చేసిన మండలి
- పీడీ యాక్ట్ 2024 సవరణ బిల్లుకు ఆమోదం
- జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదం
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు




విజయవాడ,మహానాడు:
ఇప్పటికే శాసనసభలో ఆమోదం పొందిన ఎనిమిది బిల్లులకు ఏపీ శాసనమండలి కూడా ఆమోదం తెలిపింది. లోకాయుక్త సవరణ బిల్లు 2024ను ఆమోదించింది. చెత్తపన్ను విధిస్తూ గత ప్రభుత్వం చేసిన చట్టాన్ని రద్దు చేసింది. సహజవాయువు వినియోగంపై జీఎస్టీ పన్నును తగ్గిస్తూ జీఎస్టీ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు 2024ను శాసనమండలి ఆమోదించింది.

ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టం 2024 రద్దు బిల్లును మండలి ఆమోదించింది. పీడీ యాక్ట్ సవరణ బిల్లు 2024కు ఆమోదం తెలిపింది. ఏపీ హిందూ ధార్మిక, మత సంస్థల దేవాదాయ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదం తెలిపింది.

విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని కేంద్ర విమానయాన శాఖను కోరుతూ శాసనమండలిలో తీర్మానం చేశారు. కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన తరువాత శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది



త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు

## తెలంగాణ జాగృతి నివేదిక

- కుల గణనను పకడ్బందీగా చేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

హైదరాబాద్,మహానాడు:
కుల సర్వే, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపుపైఅధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన డెడికేటెడ్ కమిషన్ కు నివేదిక అందించాలని తెలంగాణ జాగృతి సంస్థ నిర్ణయించింది.

తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావుకు జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివేదికను అందించనున్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు తన నివాసంలో కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంలో కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై కొన్ని నెలల క్రితం జాగృతి అధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించిన సంగతి విధితమే, ఆ సమావేశాల్లో తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నేతలు, మేధావులు, జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొని తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. వాటిని క్రోడీకరించి తెలంగాణ జాగృతి నివేదికను రూపొందించింది. (జిల్లాల వారీగా పూర్తి వివరాలు, బీసీల లెక్కలతో తెలంగాణ జాగృతి సమగ్ర నివేదికను రూపొందించింది. తెలంగాణ సామాజిక స్వరూపాన్ని ఆవిష్కరించే విధంగా పకడ్బందీగా నివేదికను తయారు చేశారు. నివేదిక రూప కల్పనతో బీసీ నాయకులు, విద్యావేత్తలు, మేధా వులు, ఇతర నిపుణుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శ్రీకృష్ణ కమిటీకి కూడా ఇదే తరహాలో నివేదిక సమర్పించడం గమనార్హం.

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో సరైన ప్రాధాన్యత దక్కడం లేదని తెలిపారు. సమాజంలో అంతరాలను రూపుమాపడానికి, బలహీనవర్గాలను మరింత పైకి తీసుకురావడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు పెంచాల్సిందేనని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వేను నామమాత్రంగా కాకుండా పకడ్బందీగా చేసి రిజర్వేషన్లు పెంచి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు

మరోవైపు, గత 17 సంవత్సరాలుగా అనేక అంశాల్లో తెలంగాణ జాగృతి కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడంలో క్రియాశీకలంగా వ్యవహరించింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల కోసం కల్వకుంట్ల కవిత గారి నాయకత్వంలో తెలంగాణ జాగృతి అవిశ్రాంతంగా పోరాటం చేసింది.

## దమ్ముంటే జగన్ చేసిన ఒప్పందాలన్నీ రద్దు చేయండి

- ఎక్కువ ధరకు పీపీఏ చేసుకుంటే అవినీతా?
- తక్కువ ధరకు పీపీఏ చేసుకుంటే అవినీతా?
- రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కేంద్ర ప్రభుత్వ 'సెకీ'తో
- యూనిట్ రూ.2.49 కే కొనేలా సెకీతో ఒప్పందం
- అదే సెకీతో యూనిట్ రూ.4.50కి కొనేలా చంద్రబాబు ఒప్పందం
- అది కూడా 2016లో చేసుకున్న ఒప్పందం
- చంద్రబాబు పీపీఏల్లో గరిష్ట ధర రూ.6.99
- మరి ఎవరి వల్ల రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరిగింది?
- అదే చంద్రబాబు హయాంలో అయితే గొప్పంటారా
- ఏమిటీ ద్వంద్వనీతి? అవేనా విలువలు. నైతికత?
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)



తాడేపల్లి,మహానాడు:
జగన్‌ని రాజకీయంగా పతనం చేయాలన్న కుట్రతో చీకట్లో కాంగ్రెస్‌తో చేతులు కలిపిన చంద్రబాబు, రోజూ ఆయన వ్యక్తిత్వ హననానికి కుతంత్రాలు చేస్తున్నారని వైయస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆక్షేపించారు.

వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని, ఇంకా ఏమన్నారంటే..

ప్యారడైజ్ పేపర్లని, అర్ధరాత్రి అమెరికా పోలీసులు వచ్చి పట్టుకెళ్లి పోతారని తప్పుడు ప్రచారం చేసినా.. ప్రజలు ఆయన్ను ముఖ్యమంత్రిని చేశారు. ఇప్పుడు 11 సీట్లకు పరిమితం చేసినా, 40 శాతం మంది ఓటేశారని, వారు కూడా లేకుండా చేయాలనే కుట్రతో చంద్రబాబు, ఆయన భజన మీడియా చేయని కుట్ర లేదు. రోజూ అలుపు లేకుండా ఆ రాక్షసులంతా దాడి చేస్తున్నారు. రామోజీ పోయాక, తప్పుడు వార్తలు రాసి చంద్రబాబును కాసే పాత్ర ఆయన కొడుకు తీసుకున్నాడు.

ఇదే అదానీ గ్రూప్‌పై సీఎం చంద్రబాబు, గతనెల 24న చేసిన ట్వీట్ ఇది. 'రాష్ట్రంలో అదానీ భారీ పెట్టుబడులు. ఐటీ, పర్యాటకం, పోర్టుల రంగంలో పెట్టుబడులు పెడతారు' అని ఈనాడులో గొప్పగా రాశారు. ఇదే అదానీ గ్రూప్ పెద్దలు జగన్ హయాంలో వచ్చి కలిస్తే ఏం రాశారు?. 'అడ్డగోలుగా అదానీకి. బొగ్గు టెండర్లు కూడా అదానీకే' అని రాశారు. ఇంకా ఇదే అదానీ గ్రూప్ గత మా ప్రభుత్వ హయాంలో డేటా సెంటర్ పెడుతుంటే, ఇదే ఈనాడులో ఏం రాశారు?. డేటా సెంటర్‌ను పెద్దగా ప్రస్తావించకుండా.. అదానీకి జగన్ 60 ఎకరాలు అని రాశారు.

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు, 2021, జనవరి 15న కేంద్ర విద్యుత్ శాఖ ఒక జీఓ జారీ చేసింది. సౌర, పవన (సోలార్ విండ్) విద్యుత్‌కు సంబంధించి రాష్ట్రాల మధ్య బదలాయింపు జరిగితే ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు ఎత్తివేస్తామని అందులో పేర్కొన్నారు. ఆ తర్వాత అదే ఏడాది సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వానికి 'సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్' (ఎస్ఈసీఐ%–%సెకీ) ప్రతిపాదనలు పంపించింది. గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ ద్వారా తాము యూనిట్ విద్యుత్ రూ.2.49కే సరఫరా చేస్తామని వెల్లడించింది. ఆ మేరకు ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 'సెకీ'లో ఒప్పందం చేసుకుంది.

వ్యవసాయానికి పగలే నాణ్యమైన విద్యుత్ దీర్ఘకాలం ఇచ్చేందుకు, ఏటేటా ఆ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో.. తక్కువ వ్యయంతో గ్రీన్ ఎనర్జీ ద్వారా ఆ విద్యుత్‌ను సరఫరా చేయాలని టెండర్లు పిలిస్తే, అప్పుడు టీడీపీ వారే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. అప్పుడు కూడా సెకీ ద్వారా యూనిట్ విద్యుత్ రూ.2.49కే కొనుగోలును తప్పుబడుతూ కథనాలు రాశారు.

మరి అదే సెకీతో చంద్రబాబు ప్రభుత్వం 2016లో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది. యూనిట్ విద్యుత్ రూ.4.50 చొప్పున, అది కూడా ఏకంగా 25 ఏళ్లపాటు కొనుగోలు చేసే విధంగా ఒప్పందం చేసుకుంది. అంత దీర్ఘకాలానికి ఏ ప్రభుత్వం కూడా ఒప్పందం చేసుకోదు. పైగా వాటితో పాటు, ఖర్చులు అదనం. అయినా అది తప్పు నిపించలేదు. యూనిట్ పవర్ రూ.4.50 చొప్పున, అదనపు ఖర్చులు కూడా భరిస్తూ, 25 ఏళ్లు కొనేలా చంద్రబాబు ఒప్పందం చేసుకుంటే, అది రాష్ట్ర శ్రేయస్సు కోసం. అదే విద్యుత్‌ను కేవలం రూ.2.49 చొప్పున కొనుగోలు చేసేలా, అది కూడా అదనపు ఖర్చులు భరించకుండా, జగన్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే.. అది దోపిడి అంటారా? అవినీతి జరిగిందంటారా?

2014–19 మధ్య చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ ఒప్పందాలు చూస్తే.. నాన్ రెన్యువబుల్ ఎనర్జీ. 133 ఒప్పందాలు. యూనిట్ రూ.4.84 చొప్పున. 3494 మెగావాట్లు. 25 ఏళ్లకు. సోలార్ పవర్. 36 ఒప్పందాలు. యూనిట్ రూ.6.99 చొప్పున. 1500 మెగావాట్లు. 25 ఏళ్లకు. ఇంకా అదే ఏడాది తెలంగాణ ప్రభుత్వం యూనిట్ పవర్ రూ.4.66కే ఇచ్చేలా ఒప్పందం చేసుకుంది.

విండ్ పవర్. యూనిట్ రూ.4.83కి. 3 వేల మెగావాట్లు. 25 ఏళ్లకు. దీనికి సంబంధించి కూడా అదే సమయంలో తమిళనాడు, గుజరాత్‌తో పాటు, కొన్ని రాష్ట్రాల్లో యూనిట్ పవర్ రూ.3.46కే ఇచ్చేలా, 25 ఏళ్లకు ఒప్పందాలు జరిగాయి.

మరి చంద్రబాబు ప్రభుత్వం.. ఎందుకు అధిక ధరలకు వెళ్లింది? ఆ మార్జిన్ మొత్తం ఎవరి జేబుల్లోకి వెళ్లినట్లు? దీంతో పాటు, ఏపీ 2018–19 ఈఆర్సీ టారిఫ్ ఆర్డర్.. చంద్రబాబు ప్రభుత్వం హయాంలో విండ్ పవర్ యూనిట్‌కు రూ.4.63. మొత్తం 4 వేల మెగావాట్లు. సోలార్ పవర్ యూనిట్‌కు రూ.5.90. మొత్తం 3 వేల మెగావాట్లు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం మీద వేసిన భారం కాదా?.

జగన్ ప్రభుత్వం తక్కువ ధర యూనిట్ పవర్‌ను రూ.2.49కే కొనుగోలు చేసేలా ఒప్పందం చేసుకుంటే.. దాన్ని అభినందిస్తూ.. అంతకు ముందు చంద్రబాబు ప్రభుత్వం, ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ ఒప్పందం చేసుకుంటే ప్రశ్నించాలి కదా?

నిజానికి విద్యుత్ రంగాన్ని నాశనం చేసింది చంద్రబాబు. కానీ, ఈరోజు కూడా నిస్సిగ్గుగా సంపద సృష్టిస్తానని చెబుతున్నాడు. ఇప్పటికి మూడుసార్లు సీఎం అయి, ఇప్పుడు నాలుగోసారి పదవిలో ఉన్న చంద్రబాబు ఇన్నేళ్లలో సృష్టించిన సంపద ఏది? రాష్ట్ర మొత్తం అప్పు రూ.6.46 లక్షల కోట్లుంటే, జగన్ ఒక్కడే రూ.14 లక్షల కోట్లు అప్పు చేశాడని పచ్చి అబద్ధాలు చెప్పుకొచ్చారు.

ఐదేళ్లలో కరెంట్ ఛార్జీలు పెంచనని ఓట్లు అడుక్కుని, ఈరోజు జగన్‌పై నింద వేస్తూ, ఆయనను సాకుగాచూపుతూ రూ.17 వేల కోట్లకు పైగా భారం మోపుతున్నారు. ఇప్పటికే రూ.6వేల కోట్ల మోత మోపారు.

పీ4 అంటే ఏమిటి? జనం మీద భారం మోపడమే సంపద సృష్టించడమా? డబ్బున్నోళ్లకి రాష్ట్రాన్ని అమ్మిపెట్టడమా?. కొత్త మెడికల్ కాలేజీలు, పోర్టులు, తమ వారికి దారాదత్తం చేయడం, ఐదు నెలల్లో రూ.50 వేల కోట్ల అప్పులు చేయడమా సంపద సృష్టి?. సంవత్సరానికి మూడు సిలిండర్లు అన్నాడు.. ఒక్క దానికి సరిగా నిధులు కేటాయించలేదు. జమిలి ఎన్నికలొస్తే ఇంకో ఏడాది కూడా ఉండవు. చంద్రబాబు పాలనలో కరెంట్ కంపెనీల నష్టాలు రూ.22,089 వేల కోట్లు. ఆ నష్టాలు రాష్ట్ర విభజన నాటికి కేవలం రూ.6 వేల కోట్లు మాత్రమే. ఇంకా చంద్రబాబు దిగిపోయే నాటికే కరెంట్ కంపెనీల అప్పులు రూ.56 వేల కోట్లు. అదే జగన్ పాలనలో ఐదేళ్లలో వాటికి సంబంధించి, రూ.395 కోట్ల నష్టాలు. రూ.36 వేల కోట్లు అప్పులు.

ఇన్ని పాపాలు మూట కట్టుకుని కూడా ఏ మాత్రం సిగ్గుపడకుండా, కళ్లార్పకుండా పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. మరి ఎవరు బాగా పాలించినట్లు?. ఎవరు ఆర్థిక క్రమశిక్షణ పాటించినట్లు?.

కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో జగన్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఆదానీతో మాకేంటి సంబంధం?. కేంద్రం ఎవరి దగ్గర కొంటే మాకేంటి సంబంధం?. ఇదే సెకీతో చంద్రబాబు యూనిట్ పవర్ రూ.4.50కి కొంటూ ఒప్పందం చేసుకుంటే, మేము కేవలం రూ.2.49కే కొంటూ ఒప్పందం చేసుకున్నాం. మరి ఎవరు గొప్ప? వీటన్నింటికీ మీ వద్ద సమాధానం ఉందా? జగన్‌పై చేసిన ఆరోపణలు, విమర్శలు నిరూపించగలరా?. ఆ దమ్ము మీకుందా?.

జగన్ అరెస్టయిపోతాడు. అమెరికా పోలీసులు తీసుకెళ్లిపోతారని రాస్తున్నారు. అలా అరెస్ట్ చేయాల్సి వస్తే సెకీని, కేంద్రం నుంచి ఎవరు కొన్నారో వారిని తీసుకెళ్తారు. మాకేం సంబంధం?. మీకెందుకు బాధ? మేం మోదీ ప్రభుత్వం దగ్గర కొంటున్నాం. ఆయన ఎవరి నుంచి దాన్ని కొంటే మాకేంటి?. మాకు తక్కువ రేటుకు కరెంట్ కావాలి. అది మేం రైతులకు ఇవ్వాలి. ఆర్టీసీ కూడా ఆయిల్‌ను ఐఓసీ, బీపీసీఎల్ దగ్గర కొంటుంది. ఆ కంపెనీలు ఎక్కణ్నుంచి ఆయిల్ తెస్తే.. ఆర్టీసీకి ఏంటి?. ఆ కంపెనీలు రష్యా దగ్గర కొన్నా, ఉక్రెయిన్ దగ్గర కొన్నా ఆర్టీసీకి ఏం సంబంధం? జగన్ ఉన్నప్పుడు ఇక్కడకు అదానీ వచ్చి వ్యాపారాలు పెడితే తప్పు. నేరం. అవినీతి. అదే చంద్రబాబు ఉన్నప్పుడు వచ్చి లోకేశ్‌ని కలిస్తే ఆహా ఓహో అని రాస్తారు.

చంద్రబాబు ప్రభుత్వానికి సవాల్ చేస్తున్నా. జగన్ చేసిన ఒప్పందాలు దమ్ముంటే రద్దు చేసుకోవచ్చు. మేం నిజాయితీగా పాలన చేశాం. ప్రజల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకునే ఒప్పందాలు చేసుకున్నాం. దమ్ముంటే అది నిజం కాదని నిరూపించండి.

మొన్న లక్ష కోట్లన్నారు. చివరికి ఏమైంది?. రూ.1500 కోట్లు కూడా తేల్చలేకపోయారు. ఆ ఫైల్స్ మీద సంతకాలు పెట్టిన అధికారులే నిర్దోషులని కోర్టులు తీర్పులు చెబుతుంటే, ఇంకా జగన్‌కేం సంబంధం?.

## అదానీ ఇచ్చిన వంద కోట్లు రేవంత్ సొంతానికి కాదు

- స్కిల్ వర్సిటీకి కేటీఆర్ 50 కోట్లు ఇచ్చినా తీసుకుంటాం
- అదానీని అరెస్టు చేయాల్సిందే
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్




హైదరాబాద్,మహానాడు:
తెలంగాణలోని స్కిల్ యూనివర్సిటీకి గౌతమ్ అదానీ రూ.100 కోట్లు ఇచ్చారని, కానీ ఆ మొత్తాన్ని రేవంత్ రెడ్డి జేబులోకి ఇవ్వలేదని, అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు ఆన్ రికార్డ్ ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఎవరు ఇచ్చినా స్వీకరిస్తామని, కేటీఆర్ కూడా వచ్చి రూ.50 కోట్లు ఇస్తామంటే తీసుకుంటామన్నారు. వ్యాపారాలు జరగాలి. పెట్టుబడులు రావాలనేదే తమ ఆలోచన. కానీ మోసం చేస్తే కూడా విచారణ జరగాలనేది తమ డిమాండ్ అన్నారు. అదానీ వ్యవహారంపై ప్రధాని మోదీ పెదవి విప్పడం లేదని విమర్శించారు.

అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బయటపెట్టారని, అదానీ దాదాపు రూ.2 వేల కోట్ల మేర లంచాలు పంచారని ఆరోపించారు. అదానీ కుంభకోణాలపై రాహుల్ గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినప్పటికీ అదానీకి వేలాది కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారు. ఆయన అవినీతిపై ఇప్పుడు అమెరికా కూడా చెప్పింది. తక్షణమే అదానీని అరెస్ట్ చేయాలని మహేశ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ అండతో అదానీ విచ్చలవిడిగా సంపద పెంచుకున్నారని, జేపీసీ విచారణ జరిపి అదానీ తప్పులు బయటపడితే, మోదీ ప్రధాని పదవి నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు.

డ్రగ్స్, గంజాయి కట్టడికి

## నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్లు

- త్వరలో స్పెషల్ పోలీస్ స్టేషన్లు
- పాత కలేక్టరేట్‌లో,సైబరాబాద్ నార్కొటిక్స్ పీఎస్ కోసం హఫీజ్‌పేట, రాచకొండ నార్కొటిక్స్ పీఎస్ సరూర్‌నగర్‌లో ఏర్పాటు




హైదరాబాద్,మహానాడు:
రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని కట్టడి చేసేందుకు నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్ అందుబాటులోకి రానున్నాయి. లా అండ్ ఆర్డర్, సైబర్ క్రైమ్ పీఎస్‌ల తరహాలోనే డ్రగ్స్ సహా ఇతర మాదకద్రవ్యాల కేసులను దర్యాప్తు చేయనున్నాయి. టీజీ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో డైరెక్టర్ పర్యవేక్షణలో నార్కొటిక్స్ పీఎస్‌లు పనిచేయనున్నాయి. ఇందులో భాగంగా వరంగల్ నార్కొటిక్స్ పీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లు సహా జిల్లాల్లోని అన్ని యూనిట్స్‌లో నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్ ఏర్పాటు చేస్తున్నారు. కేసులు నమోదు చేయడంతో పాటు నిందితుల అరెస్ట్, గంజాయి, డ్రగ్స్ రవాణాకు అడ్డకట్ట వేసేందుకు ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించనున్నారు. నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్‌లో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద నమోదయ్యే కేసులను దర్యాప్తు చేస్తారు.

ఎన్‌డీపీఎస్ యాక్ట్ కేసులు నార్కొటిక్స్ పీఎస్‌లకే స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు రిజిస్టర్ చేసే కేసులను కూడా నార్కొటిక్స్ పీఎస్‌కు బదిలీ చేస్తారు. ప్రతి పీఎస్‌కు డీఎస్పీ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. లా అండ్ ఆర్డర్ పీఎస్‌లలో పనిచేస్తున్న సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమించనున్నారు. ఈ ప్రక్రియను ఇప్పటికే టీ న్యాబ్ ప్రారంభించింది. డ్రగ్స్, గంజాయి కేసుల దర్యాప్తులో ఉత్తమ పనితీరును కనబరిన పోలీస్ సిబ్బందిని నార్కొటిక్స్ పీఎస్‌లలో నియమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది.

ప్రస్తుతానికి హైదరాబాద్ నార్కొటిక్ పీఎస్ కోసం నాంపల్లిలోని హైదరాబాద్ పాత కలెక్టరేట్‌లో, సైబరాబాద్ నార్కొటిక్స్ పీఎస్ కోసం హఫీజ్‌పేట, రాచకొండ నార్కొటిక్స్ పీఎస్ సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేయనున్నారు.

లా అండ్ ఆర్డర్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్స్‌లో నమోదు అయ్యే కేసులను నార్కొటిక్స్ పీఎస్ సిబ్బంది దర్యాప్తు చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

వనవాసి అయినా నగరవాసి అయినా

## మొదట మనం భారత వాసులం

- లోక్ మంథన్‌లో రాష్ట్రపతి ముర్ము



హైదరాబాద్,మహానాడు: వనవాసి అయినా, గ్రామ వాసి అయినా, నగర వాసి అయినా.. మనమందరమూ భారతవాసులమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ ఏకతా సూత్రమే అందర్నీ కలిపి వుంచుతోందని పేర్కొన్నారు. శిల్పకళా వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మకమైన లోకమంథన్ భాగ్యనగర్ 2024" కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి రాష్ట్రపతి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము మాట్లాడుతూ... భారత సమాజాన్ని చీల్చడానికి అన్ని మూలలా కుట్రలు జరుగుతున్నాయని, భారతీయ సమాజంలోనే అత్యంత సహజంగా వున్న ఏకత్వ లక్షణాన్ని విచ్ఛిన్నం చేయడానికి, మరి కొందరు భారతీయుల్లో కృత్రిమ భేద భావాలను సృష్టిస్తున్నారన్నారు. అయినా సరే.. భారతీయత అన్న ధర్మం ఆధారంగా ప్రజలందరూ కలిసికట్టుగానే వున్నారన్నారు.

చాలాకాలం పాటు భారత దేశాన్ని విదేశీయులు పాలించారని, ఈ సమయంలో ఆ సామ్రాజ్యవాద శక్తులు భారత ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టడంతో పాటు ఇక్కడి సామాజిక స్థితిగతులను కూడా ఛిన్నాభిన్నం చేశారన్నారు. మన సంస్కృతిని ఆంగ్లేయులు ఏహ్యభావంతో చూసేవారని, అలాగే మనలో కూడా మన సంస్కృతిపై ఏహ్య భావం వచ్చేలా కుట్రలు చేశారన్నారు. విదేశీయులు చాలా సంవత్సరాలు పరిపాలించడంతో మెదళ్లలో వలసవాద బుద్ధే ఆక్రమించిం దన్నారు.

భారత్‌ని శ్రేష్ఠమైన దేశంగా నిర్మాణం చేయడానికి, భారతీయుల మానసిక ప్రవర్తనను మార్చి, వారిని ఏకత్వం, శ్రేష్ఠత్వం వైపు తీసుకెళ్లాల్సిన కర్తవ్యం అందరిపై వుందని సూచించారు. కొన్ని సంవత్సరాలుగా వలసవాద, బానిసత్వ మనస్తత్వం నుంచి బయటపడడానికి భారత్ లో కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఇందులో భాగంగా భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలను తీసుకొచ్చారన్నారు.

అలాగే ఢిల్లీలో రాజ్ పథ్ పేరును తొలగించి, కర్తవ్య పథ్‌గా నామకరణం చేశారని గుర్తు చేశారు. ఈ అంశాలతో పాటు రాష్ట్రపతి భవన్ లో వుండే దర్బార్ హాలు పేరును కూడా గణతంత్ర మండపంగా మార్చుకున్నామన్నారు. మరోవైపు న్యాయ వ్యవస్థలో న్యాయదేవత విగ్రహానికి సంబంధించి, న్యాయదేవత కళ్లకు వుండే వస్త్రాన్ని తొలగించి, మార్పులు చేశారన్నారు. ఈ మార్పులన్నీ భారతీయ ప్రాచీన పరంపర మాధ్యమంగా వచ్చినవేనని, ఈ మార్పులన్నీ వలసవాద, బానిసత్వ మనస్తత్వం నుంచి బయటపడ్డామని కనిపించే ఉదాహరణలేనని రాష్ట్రపతి వివరించారు. భారతీయ ఆధ్యాత్మికత, పరంపర, కళలు, సాహిత్యం, సంగీతం, చికిత్సా పద్ధతి, భాష ప్రపంచమంతా విస్తరించాయని, ప్రజలు ఆదర్శవంతంగా జీవించడానికి ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ పరంపరను మరింత పరిపుష్టం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రాచీన కాలం నుంచే భారతీయ ఆలోచాన పరంపర విదేశాలను బాగా ప్రభావితం చేసిందని, ఇప్పుడు మరింత విస్తరించిందన్నారు. ఈ ప్రభావాలు వారి ఆధ్యాత్మికతలో, సంస్కృతిలో ప్రస్ఫుటంగా ద్యోతకమవుతూనే వున్నాయని తెలిపారు.

భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతి అని, అయితే అందులో ఏకత్వం ముఖ్యమైన సారమని రాష్ట్రపతి పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అన్న సారాంశంలో ఏకత్వమే మూలాధారమని, ఇది ఇంద్రధనస్సు లాంటిదని, అదే సుందరత్వాన్ని చేకూరుస్తుందని అభివర్ణించారు.

ఈ లోక్ మంథన్ ను ప్రారంభించడం చాలా ఆనందంగా వుందని రాష్ట్రపతి ప్రకటించారు. 2018 లో రాంచీ వేదికగా జరిగిన లోక్ మంథన్‌లో కూడా తాను పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. భారత సంస్కృతిలోని ఏకత్వాన్ని మరింత సుదృఢం చేయడానికి ఈ మంథన్ ఉపయోగపడుతుం దన్నారు. ఈ ప్రయత్నం అద్భుతమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా దేశ ప్రజల్లోని స్వాభిమానం, సాంస్కృతిక భావనలకు మరింత పుష్టి చేకూరుతుందన్నారు. భారత సంస్కృతి, సంప్రదాయాలను అర్థం చేసుకోవడంలో, మన పరంపరను ఎప్పటికప్పుడు మరింత పరిపుష్టం చేయడంలో అందరూ తమ వంతు పాత్రను పోషించాలని పిలుపునిచ్చారు.

ఈ లోక్ మంథన్‌లో అహల్యాబాయి హెూల్కర్, రుద్రమ దేవి లాంటి వీరనారీమణుల జీవిత గాథలను ఆధారంగా చేసుకొని నాటకాలు కూడా వున్నాయని తెలిసి చాలా ఆనందం వేసిందని, వీటి ద్వారా శౌర్య పరంపర, నారీశక్తిని బయటికి తీసినట్లవుతుందని తెలిపారు. ఈ ప్రయత్నం ముఖ్యంగా యువతకు ఎంతో ప్రేరణనిస్తుందని తెలిపారు. భారతీయ కళలు, కళాకారులు జాతిని ఐక్యంగా వుంచడంలో ఉపయోగపడతాయని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు.



**గుంటూరు మండల వేద ప్రవర్ధక విద్వత్ పరీక్షా సభ శతమానోత్సవం సందర్భంగా స్థానిక సంపత్ నగర్ శ్రీ శృంగేరి శారదా పీఠ పాలిత శ్రీ శారదా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం శృంగేరి పీఠాధిపతులు శ్రీ విధుశేఖర భారతి స్వామి సమక్షంలో ఋగ్వేద, అధర్వణ వేద పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీ శృంగేరిపీఠాధిపతి విధుశేఖర భారతీ విజయ యాత్ర ను పురస్కరించుకొని చతుర్వేద హవనాలు ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభమయ్యాయి. శనివారం కృష్ణ యజుర్వేద సామవేద శాంతి హెూమాలు పూర్ణాహుతి నిర్వహించనున్నట్టు గుంటూరు మండల వేద ప్రవర్ధక విద్వత్పరీక్షా సభ అధ్యక్షుడు గబ్బిట శివరామకృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.**

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 23, నవంబర్ 2024 ||

## పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమా ?

- సాయిరెడ్డి ఇంటికి దారిలేకుండా గోడకట్టి ఏం సాధించారు ?
- పశువుల దవాఖానా పేరుతో ఇంటికి దారిలేకుండా గోడ కట్టడంతో సీఎం సొంతూరు వంగూరు మండలం కొండారెడ్డి పల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటన పై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దిగ్భ్రాంతి

**హైదరాబాద్,మహానాడు:** పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రమా? సీఎం రేవంత్ సొంత గ్రామం కొండారెడ్డిపల్లి లో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్యకు ప్రభుత్వం, రేవంత్ కుటుంబం బాధ్యత వహించాలి. గోటితో పోయే సమస్యలను గొడ్డలిదాకా తెస్తున్నారు. జీవిత చరమాంకంలో ఉన్న సాయిరెడ్డి ఇంటికి



దారిలేకుండా గోడకట్టి ఏం సాధించారు ? సాయిరెడ్డి ఆత్మహత్యకు కారకులైన వారందరి మీద చర్యలు తీసుకోవాలి. కాంగ్రెస్ పాలనలో మనుషుల ప్రాణాలకు, వారి ఆకాంక్షలకు విలువ లేకుండా పోయింది.



## రాయచోటిలో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు దిశగా
## 30 కోట్లు మంజూరుకు మంత్రి హామీ

- తీవ్రమైన కేసులకు చికిత్స అందించే సౌకర్యాల నిర్మాణానికి పునాది .
- ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కోరిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, మహానాడు:**

తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులకు సమగ్ర సంరక్షణ అందించడానికి రాయచోటిలో క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఏర్పాటు కు 30 కోట్లు మంజూరు చేయనున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి హామీ ఇచ్చారు. భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన క్రిటికల్ కేర్ బ్లాక్‌ల ఏర్పాటు విధానం ద్వారా తీవ్రమైన కేసులకు చికిత్స అందించే సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను సచివాలయంలో కలిసి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

క్రిటికల్ & ట్రామా కేర్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా రోగులకు ప్రత్యేక సంరక్షణ, పర్యవేక్షణ అవసరం కాబట్టి, ప్రస్తుత %×జఖ% సామర్థ్యం సరిపోదని అందువల్ల మెరుగైన పేషెంట్ కేర్ కోసం రాయచోటిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు 30 కోట్ల మంజూరు చేయాలనీ రవాణా శాఖ మంత్రి కోరగా ఆరోగ్య శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి 30 కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

## లక్ష టన్నుల ఎగుమతులే లక్ష్యం

- వ్యవసాయ, ఉద్యానవన శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్

**అమరావతి,మహానాడు:**

ఈ ఏడాది రాష్ట్రం నుంచి లక్ష టన్నుల అరటి ఉత్పత్తిని విదేశాలకు ఎగుమతి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని వ్యవసాయ, ఉద్యానవన శాఖ



ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా నుంచి ముంబయి పోర్టుకు వెళ్లే అరటి కంటెయినర్ల రైలును సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆయన ప్రారంభించారు. లక్ష మెట్రిక్ టన్నుల అరటి ఎగుమతులే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, APMIP డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ ఏడి హర్ నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరి ఆరోగ్యం-కూటమి ప్రభుత్వ లక్ష్యం

- 13,40,418 రూపాయల సీఎంఆర్ చెక్కులను బాధితులకు అందజేసిన మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి,మహానాడు:**

తెనాలి నియోజవర్గానికి చెందిన 7 గురు బాధితులకు ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో తన చాంబర్ నందు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఏడుగురికి 13 లక్షల 40



వేల 418 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను మంత్రి నాదెండ్ల మనోహర్ అందజేశారు.

ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజల సహాయార్థం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధిని విడుదల చేయడం ఆనంద దాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ద్వారా 7 గురి జీవితాలు నిలబడతాయన్నారు.

## సాయిరెడ్డి బలవన్మరణానికి
## రేవంత్ సోదరులదే బాధ్యత

- మరణ వాంగ్మూలం ఆధారంగా వారిపై కేసు పెట్టాల్సిందే
- బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ డిమాండ్

**హైదరాబాద్, మహానాడు:**



కన్నుమిన్నుకానని అధికార అహంకారంతో ప్రజాపాలన పేరుమీద నిరంకుశ ప్రభుత్వ పరిపాలన కొనసాగిస్తున్న నియంత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆయన సోదరులు తన స్వంత గ్రామ కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పి. సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకునే బలీయమైన పరిస్థితులు కల్పించడం వారి రాక్షస మనస్తత్వానికి, వారి నేర ప్రవృత్తికి నిదర్శనం.. సాయి రెడ్డి మరణ వాగ్మూలం ఆధారంగా రేవంత్ రెడ్డి తో సహా అతని సోదరులపై ఆత్మహత్యా ప్రేరేపణ సెక్షన్ 108, భారత న్యాయ సంహిత ఆధారంగా కేసు నమోదు చేయాలి. నేరస్తులను కఠినంగా శిక్షించాలి.

# అదానీపై అమెరికాలో కేసు వేసిన లాయర్ కథ ఇదీ!

**(కిస్మత్)**

సౌరవిద్యుత్ ప్రాజెక్టు కాంట్రాక్టుల కోసం భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో అధికారులకు లంచాలు ఇచ్చారంటూ అమెరికా గౌతమ్ అదానీ, మరో ఏడుగురి మీద కేసు వేసిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్ చైర్మన్‌తో పాటు ఆయన మేనల్లుడు సాగర్ అదానీ, మరో ఆరుగురు అధికారులు 2020 నుంచి 2024 వ్యవధిలో రూ.2029 కోట్ల లంచాలు ఇచ్చారన్నది ఆ దావాలో ప్రధాన ఆరోపణ.

ఆ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిగిలినవారు అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినీత్ జైన్, అజూర్ ఉద్యోగులు రంజిత్ గుప్తా, రూపేష్ అగర్వాల్, కెనడాకు చెందిన పెట్టుబడిదారు మాజీ ఉద్యోగులు సిరిల్ కబానెస్, సౌరభ్ అగర్వాల్, దీపక్ మల్హోత్రా.ఆ సౌరవిద్యుత్ ప్రాజెక్టుల కోసం అమెరికన్ బ్యాంకులు, పెట్టుబడిదారుల నుంచి నిధుల సేకరించినప్పుడు ఈ లంచాల వివరాలు వారికి చెప్పలేదన్నది మరో ఆరోపణ. సౌరవిద్యుత్ కాంట్రాక్టులు దక్కించుకోవడం ద్వారా 2బిలియన్ డాలర్ల లాభాలు ఆర్జించాలన్నది అదానీల లక్ష్యమట.

ఆ ఆరోపణలు చేసినది బ్రియాన్ స్టాసీ పీస్. ఈస్టరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్‌కు 48వ అటార్నీ. అతను దాఖలు చేసిన ఈ కేసులో గౌతమ్ అదానీ మీద అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందని సమాచారం.

అదానీ గ్రూప్ మీద గతంలో హిండెన్‌బర్గ్ రిసెర్చ్ అనే సంస్థ మోసపూరిత ఆరోపణలు చేసింది. తర్వాత ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ అదానీని లక్ష్యం చేసుకుంది. ఇప్పుడు అమెరికాలో కేసు నమోదయింది. అదానీ మీద వచ్చిన ఆరోపణల సారాంశం, తమ సంస్థల ఎదుగుదల కోసం ఆయన అనైతిక పద్ధతులను పాటించారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఈ మూడు కేసుల వెనుకా ఉన్నది ప్రపంచ కుబేరుడు, స్వీయప్రకటిత వితరణశీలి జార్జి సోరోస్.

హంగేరియన్ అమెరికన్ యూదు అయిన జార్జి సోరోస్, అతని ‘ఓపెన్ సొసైటీ ఫౌండేషన్’ సంస్థ తరచుగా వివిధ దేశాల్లో ప్రభుత్వాలను మార్చేసే పనులు చేస్తుంటాయి. ప్రజాస్వామిక విధానాలంటే నమ్మకం లేని సోరోస్, ప్రజాస్వామిక దేశాలను కుప్పకూల్చి ఆయా దేశాల్లో అయోమయం, అవ్యవస్థ, గందరగోళం నెలకొనేలా చేస్తాడు. తనవైన తప్పుడు మార్గాల్లో తన ఉద్దేశాలను



ప్రపంచం మీద రుద్దుతూ ఉంటాడు.

ఇప్పుడు అదానీల మీద కేసు విషయంలోనూ అదే జరిగింది. జార్జి సోరోస్ వెనకుండి నడిపిస్తున్న అటార్నీ బ్రియాన్ పీస్ అదానీ గ్రూప్ నిర్వాహకులు, దానికి సహకరిస్తున్న ఇతరులపై నిందితులంటూ ఆరోపణలు చేస్తున్నాడు. ఆ క్రమంలో అతని జాతకం బైటపడింది. అతనికీ జార్జి సోరోస్‌కీ ఉన్న సంబంధాలు వెలుగు చూసాయి. దాంతో ఇది చాలా పెద్ద కుట్ర అనీ, భారతీయ పారిశ్రామికవేత్తల పరువుప్రతిష్ఠలతో పాటు వారి వ్యాపారాలను సమూలంగా నాశనం చేయాలన్నది వారి దుర్బుద్ధి అని తెలుస్తోంది.

### జార్జి సోరోస్, బ్రియాన్ పీస్ మధ్య సంబంధం?

బ్రియాన్ పీస్ జీవిత భాగస్వామి జాక్వెలిన్ జోన్స్ పీస్, అలబామా రాష్ట్రం మాంట్‌గోమరీలోని ఈక్వల్ జస్టిస్ ఇనీషియేటివ్ (ఈజేఐ) అనే సంస్థలో డైరెక్టర్, సీనియర్ అటార్నీగా పని చేస్తున్నారు. ఈజేఐ మానవ హక్కుల కోసం లాభాపేక్ష లేకుండా పనిచేసే సంస్థ అని చెప్పుకుంటుంది. దాని వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రయాన్ స్టీవెన్సన్.

అసలు విషయం ఏంటంటే అతను జార్జి సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ సంస్థ అమెరికా కార్యక్రమాల బోర్డులో సభ్యుడు కూడా. అలా, పీస్ దంపతులను తెరవెనుక నుండి ఆడిస్తున్న హస్తం జార్జి సోరోస్‌దే అన్న విషయం స్పష్టంగా తెలిసిపోయింది. అంతేకాదు, వారి దుర్మార్గమైన పొత్తు ద్వారా అదానీ గ్రూప్‌ను లక్ష్యం చేసుకుని, తెరవెనుక ఏదో వక్రబుద్ధితో కూడిన నాటకం జరుగుతోందన్న సంగతి తెలుస్తోంది.

జార్జి సోరోస్, అతని కుటుంబంతో చిరకాలంగా సంబంధాలున్న – యుఎస్ సెనేట్‌లో మెజారిటీ లీడర్ అయిన చక్ షుమెర్, 2021లో బ్రియాన్ పీస్ జ్యుడీషియల్ నియామకానికి బహిరంగంగా మద్దతు పలికాడు, అతన్ని ఆ పదవిలో నియమించే విషయంలో కీలక పాత్ర పోషించాడు. సోరోస్ కుటుంబం చేపట్టే కార్యక్రమాలు దాదాపు అన్నింటికీ చక్ షుమెర్ మద్దతు పూర్తిగా ఉంది. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో సెనేట్‌లో నియంత్రణ సాధించడం కోసం డెమొక్రటిక్ పార్టీ ప్రయత్నిస్తున్నప్పుడు షుమెర్ అండగా నిలిచిన ‘సూపర్ పొలిటికల్ యాక్షన్ కమిటీ’%ఔ% వాటికి మద్దతు పలకడానికి వామపక్ష కోటీశ్వరులు గణనీయంగా ఖర్చు పెట్టారు. జూన్ 22న సోరోస్ ప్రధానంగా డెమొక్రసీ పిఎసి–2కు విరాళాలు ఇచ్చాడు. సెనేట్ మెజారిటీ పీఏసీకి జూన్ 22న జార్జిసోరోస్ 2.5 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చాడు. అలా అతను గత మూడేళ్ళలో ప్రపంచశాంతి కోసం కృషి చేస్తూ గత మూడేళ్ళలో మొత్తం 6 మిలియన్ డాలర్ల విరాళాలు సేకరించారు. 2024లో సోరోస్ మొత్తంగా పీఏసికి 16 మిలియన్ డాలర్లు సేవా కార్యక్రమాల నిమిత్తం ఇచ్చాడు.

# ఒక్కొక్క మహిళకు కాంగ్రెస్ బాకీ 27,500 రూపాయలు

- కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది
- బస్సు తప్ప అంతా తుస్సే
- రుణమాఫీ చేస్తామని దేవుని మీద ఒట్టు పెట్టి మోసం చేసిండు రేవంత్ రెడ్డి
- అయితే తిట్లు లేదంటే దేవుని మీద ఒట్లు
- మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే
- ఖమ్మం జిల్లా చింతకాని మండల ప్రొద్దుటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న బొజ్యాండ్ల ప్రభాకర్ అనే రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**చింతకాని,మహానాడు:** ఈరోజు ఉదయం ఖమ్మం మార్కెట్ యార్డులో వెళ్ళినప్పుడు రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడు తున్నారు. మళ్లీ కేసీఆర్ సార్ ప్రభుత్వమే రావాలి అని ఖమ్మం రైతులు చెబుతున్నారు. మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏం మార్పు వచ్చింది? రైతుబంధు బంద్ అయింది. బతుకమ్మ చీరలు బంద్ అయినయ్. గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ బంద్ అయింది. కెసిఆర్ కిట్ బంద్ అయింది దళిత బంధు బంద్ అయింది. గొల్ల కురుమలకు గొర్రె పిల్లలు బంద్ అయినయి. బీసీ బంధు బంద్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి హామీ మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని గ్యారెంటీ ఇచ్చారు. భట్టి విక్రమార్క ఇంటింటికి బాండ్ పేపర్ మీద రాసి హామీ ఇచ్చాడు.

ఒక్కొక్క మహిళకు 27500 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది ఈ 11 నెలల్లో. మహిళల ఓట్లు దండుకొని మోసం చేశారు. కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అని మోసం చేశారు. బతుకమ్మ చీరలు ఒకటి కాదు రెండు ఇస్తామని మోసం చేశారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు.

కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వకుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలంగాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని దేవుని మీద ఒట్టు పెట్టి మోసం చేసిండు రేవంత్ రెడ్డి. ఏ ముఖ్యమంత్రి అయినా దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పుతారా?

పాలకులు పాపం చేస్తే ప్రజలకు నష్టం జరుగుతుందని అయ్యగారు చెప్తే. నేను దేవాలయాలకు వెళ్ళాను. రేవంత్ రెడ్డి పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తానని ఒట్టు పెట్టి మోసం . చేశాడని పాపపరిహారం చేశాను. అయితే తిట్లు లేదంటే దేవుని మీద ఓట్లు. హైదరాబాదుకు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి. నోటికి ఏదో వస్తే అది మాట్లాడడం, అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు.

ఎన్నికల్లో భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి బాండ్ పేపర్ మీద సంతకం పెట్టి అమలు చేస్తానన్న ఆరు గారెంటీలు ఒకటైన అమలు అయ్యాయా? 200 ఉన్న పెన్షన్ 2000 చేసింది కేసీఆర్. 4000 పెన్షన్ ఇస్తానని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది ఉన్న 2000 పైసలు కూడా రెండు నెలలు ఎగ్గొట్టింది. గ్యారెంటీలు అమలు



చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి.

కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. 15000 రైతుబంధు ఇస్తామని ఉన్న 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి.

అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో ఆదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కెసిఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా?

అవినీతి ఆరోపణలతో అమెరికాలో ఆదానిని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి ఆదానితో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ రైతు ప్రభాకర్ చనిపోయినప్పుడు రావాలని అనుకున్నాను, ఆరోజు రాలేకపోయాను. అందుకే ఈరోజు వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. పుల్లయ్యకు గుండె నిండా ధైర్యాన్ని ఇవ్వడానికి ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు గ్రామానికి రావడం జరిగింది.

రైతు ప్రభాకర్ భూమిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేస్తే ఆ దురాగతాలకు ప్రాణాలు విడిచిన ప్రభాకర్ కుటుంబాన్ని చూస్తుంటే చాలా బాధగా ఉంది. ఈ ఆత్మహత్య ముమ్మాటికి కాంగ్రెస్ చేసిన హత్య. విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న భట్టి తన నియోజకవర్గంలో విద్యుత్ షాక్ తో మరణించిన రైతు కి న్యాయం చేయమని అడిగితే తప్పా? కరెంట్ షాక్‌తో మరణించిన ప్రసాద్ కుటుంబాన్ని ఆదుకోవాలని పుల్లయ్య అడిగితే వారిపై కేసు పెట్టారు.



ఆరు గ్యారెంటీలతోపాటు ఏడవ గ్యారంటీ ప్రజాస్వామిక పాలన అని ఊదరగొట్టిన కాంగ్రెస్ ఎందుకు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది? సోషల్ మీడియాలో పోస్టు పెడితే అక్రమ అరెస్టు చేస్తారు. చనిపోయిన రైతుకు న్యాయం చేయాలని అడిగిన పుల్లయ్యను కేసు పెట్టి అరెస్టు చేస్తారా? పోలీసులకు కూడా నేను చెప్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి ఉత్సాహం చూపిన పోలీసులకు ఏం జరిగిందో అదే ఇక్కడ కూడా జరుగుతుంది. మంచికి మంచి చెడుకు చెడు. అన్యాయంగా మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే అరెస్టు చేస్తే పోలీసులకు తగిన శాస్తి చేయడం తప్పదు. పోలీసులు చట్టానికి లోబడి పని చేయాలి, ఏ పార్టీకి తొత్తులుగా వ్యవహరించకూడదు. అక్రమంగా మా కార్యకర్తలపై కేసులు పెడితే పోలీసులు ఎంక్వయిరీలు ఎదుర్కోక తప్పదు. చింతకాని మండలానికి ఎంతో ప్రేమతో కేసీఆర్ దళిత బందును ప్రకటించారు. 3200 మందికి దళిత బంధు అకౌంట్ ఓపెన్ చేసి చాలావరకు దళిత బంధు డబ్బులు అందించారు. మిగిలిన కొంతమందికి పూర్తిగా దళితుబంధు రెండో విడతను విడుదల చేయాలని భట్టి విక్రమార్కని డిమాండ్ చేస్తున్నాం.

అసెంబ్లీ సమావేశాల్లో కూడా చింతకాని మండలానికి దళిత బంధు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తాం. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి. మీకు అండగా పార్టీ ఉంది. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే. మళ్లీ కేసీఆర్ ఏ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం. ఆరు గ్యారంటీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.

# 3 వారాల్లోనే 50 లక్షల మందికి ఉచిత గ్యాస్!

- కావాలనే దీపం-2 పథకంపై జగన్ దుష్ప్రచారం
- రాష్ట్రంలో 1 కోటి 55 లక్షల 200 ల గ్యాస్ కనెక్షన్లు
- ఇవి గ్యాస్ కంపెనీలు ఇచ్చిన లెక్కలు
- దీపం-2 పథకంపై వస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు
- అర్హులైన చివరి లబ్ధిదారు వరకు సిలిండర్లు పంపిణీ చేస్తాం
- మహిళల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న పథకం
- అత్యంత పారదర్శకంగా, నిజాయితీగా అమలు
- రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, మహానాడు:** కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన దీపం–2 పథకం ద్వారా లబ్ధిపొందిన వారి సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వకారణమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల



వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కృష్ణలంకలోని శుక్రవారం కోత మిషన్ రోడ్డు ప్రాంతంలో జరిగిన దీపం–2 ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యుడు గద్దె రామ్మోహన్, పౌర సరఫరాల కార్పొరేషన్ వీసీ, ఎండీ జి.వీరపాండ్యన్, జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య తదితరులు పాల్గొని లబ్ధిదారు ఎం.కోటేశ్వరమ్మ, కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.

గ్యాస్ స్టవ్‌పై టీ కాచి, రుచి చూశారు. మాలాంటి కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తే.. ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.2,476.50 ప్రయోజనం లభిస్తుంది. ఇలాంటి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల పిల్లల్ని బాగా చదివించుకోగలుగుతున్నామని చెబుతూ కోటేశ్వరమ్మ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటీ 55 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని.. దీపావళి పండుగ రోజు ప్రతి మహిళ కళ్లల్లో సంతోషం నింపే విధంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే దీపం–2 పథకాన్ని ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు.

### అత్యంత పారదర్శకంగా అమలు: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

శాసన సభ్యుడు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కట్టెల పొయ్యితో వంట చేస్తూ మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి నాడు సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఇప్పుడు దీపం –2 పథకం ద్వారా 21 రోజుల్లోనే 50 లక్షల మందికి లబ్ధి చేకూరడం సంతోషంగా ఉందన్నారు. అతి తక్కువ ఫిర్యాదులు నమోదు కావడం ఈ పథకం అమలు పారదర్శకతకు నిదర్శనం అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 23, నవంబర్ 2024



## డిసెంబర్ 5న సాగునీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్

- రాష్ట్రంలో సాగునీటి సంఘాల ఎన్నికలకు కొత్త షెడ్యూలు సిద్ధం

విజయవాడ,మహానాడు:

రాష్ట్రంలో సాగునీటి సంఘాల ఎన్నికలకు కొత్త షెడ్యూలును సిద్ధం చేశారు. శాసనసభ సమావేశాలు జరుగుతుండటంతో గతంలో అనుకున్న షెడ్యూలు వాయిదాపడింది. తాజాగా డిసెంబరు 5న ఉమ్మడి 13 జిల్లాల్లో సాగునీటి వినియోగదారుల సంఘాలకు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. దీని ప్రకారం డిసెంబరు 8న సాగునీటి సంఘాల ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యుల ఎన్నిక, సంఘాల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల ఎన్నిక పూర్తవుతుంది. డిసెంబరు 11న జనరల్ బాడీ సమా వేశాలు నిర్వహించి డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులను ఎన్నుకుంటారు. మధ్యతరహా, భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టు కమిటీల ఛైర్మన్ల ఎన్నిక డిసెంబరు 14న ఉంటుంది.

రాష్ట్రంలో మొత్తం 6,149 సాగునీటి వినియోగదారుల సంఘాలు, 245 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 53 ప్రాజెక్టు కమిటీలు ఉండగా భారీ నీటి పారుదలలో 1,755 సాగునీటి వినియోగదారుల సంఘాలు, 21,060 ప్రాదేశిక నియోజకవర్గాలు, మధ్యతరహాలో 266 సాగునీటి వినియోగదారుల సంఘాలు, 3,192 ప్రాదేశిక నియోజవర్గాలు, చిన్ననీటి పారుదలలో 4,128 సాగునీటి వినియగదారుల సంఘాలు, 24,768 ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నాయి.

రాష్ట్రం మొత్తం మీద 49,020 ప్రాదేశిక నియోజకవర్గాలు, వాటి కింద 71,11,712 ఎకరాల ఆయకట్టు వుంది. భారీ ప్రాజెక్టుల్లో 18 ప్రాజెక్టు కమిటీలు, మధ్య తరహాలో 35 ప్రాజెక్టు కమిటీలు ఉన్నాయి. వీటికి ఎన్నికలు డిసెంబరు 14 లోపు పూర్తవుతాయి.




## తగిన సమయంలో నిర్ణయం తీసుకోండి

- పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం పరిగణనలోకి తీసుకోండి
- ఐదేళ్ల అసెంబ్లీ గడువు దృష్టిలో ఉంచుకోండి
- 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోండి
- తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసుపై హైకోర్టు తీర్పు

హైదరాబాద్,మహానాడు:

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు తెలంగాణ హైకోర్టు సూచించింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై షెడ్యూల్ ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సీజే ధర్మాసనం కొట్టేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో పెట్టుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కె.పి.వివేకానంద్ పిటిషన్లు దాఖలు చేశారు. దానం నాగేందర్‌పై బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్లు స్పీకర్ స్వీకరించకపోవడంతో, వారు కోర్టును ఆశ్రయించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లను అనుమతిస్తూ , సింగిల్ జడ్జి సెప్టెంబర్ 9న ఇచ్చిన తీర్పును కొట్టేయాలని అసెంబ్లీ కార్యదర్శి వి.నర్సింహాచార్యులు దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు.. మరో పిటిషన్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ నెల 12న వాదనలు ముగించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస రావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తాజాగా తీర్పు ఇచ్చింది.

## ఎస్సీ వర్గీకరణకు రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ ఏర్పాటుతో మొదలైన కదలికలు

- విజయవాడలో కలుస్తున్న 'ఎస్సీ'బి గ్రూపు
- 'సుప్రీం' కోర్టు తీర్పు విజయోత్సవ సదస్సు
- తొలుత ఐదు జిల్లాల నుంచి వస్తున్న ప్రతినిధులు

విజయవాడ,మహానాడు:




ఎస్సీ ఉపకులాల వర్గీకరణ తీర్పు అమలుకు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు తదుపరి చర్యలు మొదలు పెట్టడంతో ఈ తీర్పు అమలు వల్ల ప్రయోజనం పొందే- 'ఎస్సీ'బి గ్రూపు రాష్ట్రంలో అప్రమత్తమయింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇందుకోసం ఇప్పటికే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమీషన్ నియమించింది.

ఉమ్మడి రాష్ట్రంలో గతంలో ఇదే ప్రభుత్వం అధికారంలో ఉండగా నాలుగున్నర ఏళ్ళపాటు ఎస్సీ 'వర్గీకరణ' అమలులో ఉన్నప్పుడు 'మాదిగ' కులాన్ని- 'ఎస్సీ'బి గ్రూపుగా పరిగణించింది. మళ్ళీ ఇప్పుడు తీర్పు అమలైతే, తిరిగి అదే 'శ్రేణి' తమకు లభిస్తుందని భావిస్తున్నారు. మా కంటే వెనుకబడిన 'రెల్లి' ఉపకులాలను మునుపటి మాదిరిగానే మా కంటే ముందు 'ఎస్సీ' ఏ గ్రూపుగా ఉంచాలని, రాబోయే విద్యా సంవత్సరం మొదలయ్యే నాటికి మార్గదర్శకాలు గ్రామ పంచాయతీ స్థాయి వరకూ చేరాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్టుగా తెలిపారు. ఈ సదస్సులో సభ్యులతో చర్చించి తర్వాత అవసరమైతే కమిషన్ చైర్మన్ ను కలిసి వినతి పత్రం ఇస్తామని సదస్సు కో-కన్వీనర్ తగరం రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ ఆలయాలపై దాడులు

- విశ్వహిందూ పరిషత్ దర్మప్రసార్ సహ ప్రముఖ్ మదురనేని సుభాష్ చందర్

షాద్‌నగర్,మహానాడు:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ అధికారంలో ఉన్న అయ రాష్ట్రాలలో హిందూ వ్యతిరేక సంఘటనలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ దర్మ ప్రసార్ సహ ప్రముఖ్ మదురనేని సుభాష్ చందర్ అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి, కేవలం హిందూ ఆలయాలను టార్గెట్ చేస్తు గుళ్ళను, విగ్రహం మూర్తులను ధ్వసం చేస్తున్నారని అన్నారు. ఈరోజు షాద్‌నగర్ లోని



ఫారుఖ్ నగర్ అమరేశ్వర అలయంలో శివలింగాన్ని ధ్వంసం చేశారు.

హనుమాన్ దేవాలయాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టారు. భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం అంబాటిపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టారు.

ఇలా తెలంగాణలో ఎన్నో అలయాలు ధ్వంసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎ ఒక్క నిందితులను అరెస్టు చేసిన పాపాన పోలేదని అన్నారు. కేవలం ముస్లిం ఓట్ల కోసం హిందూ మనోభావాలను పటించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యమంలో విశ్వహిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దివాకర్, బజరంగ్ దళ్ సంగారెడ్డి జిల్లా సంయోజక్ ప్రభుకుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కుంభకోణాల అదానిని వెంటనే అరెస్టు చేయాలి

- మోదీ అండతో అదానితో అవినీతి ఒప్పందాలు చేసుకున్న వైసీపీ ప్రభుత్వం పై విచారణ చేయాలి
- అదానీ ఒప్పందాలను, స్మార్ట్ మీటర్లను, భూముల కేటాయింపులను రద్దుచేసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలి.
- అదానీ అరెస్టు, ఒప్పందాల రద్దు, స్మార్ట్ మీటర్ల నిలిపివేత కోరుతూ విజయవాడలో సిపిఎం నిరసన, ధర్నా
- ధర్నాలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు



విజయవాడ,మహానాడు:

కుంభకోణాల అదానిని వెంటనే అరెస్టు చేయాలని, అదానీ అవినీతికి, మోడీ ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగి ఒప్పందాలు చేసుకున్న వైసిపి ప్రభుత్వం పై విచారణ చేసి, న్యాయ విచారణ జరిపి శిక్షించాలని, స్మార్ట్ మీటర్లను తక్షణమే ఆపాలని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అదానీ ఒప్పందాలను రద్దుచేసి చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని కోరుతూ నేడు విజయవాడలో సిపిఎం ఆధ్వర్యంలో బీసెంట్ రోడ్ లో ఆందోళన నిర్వహించారు. ధర్నా జరిగింది అదానీ చిత్రపటాన్ని కటకటాలతో ఉంచి, సంకెళ్ళను వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ప్లే కార్డులు ప్రదర్శించారు, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా బాబురావు, డి.కాశీనాథ్ మాట్లాడుతూ... అదానీ అవినీతి మరోసారి బట్టబయలైంది, అంతర్జాతీయ స్థాయిలో కుంభకోణాలు రుజువయ్యాయి, అరెస్టు వారెంట్లు విడుదల య్యాయి. మోడీ బిజెపి ప్రభుత్వ అండతో అదానీ. దేశాన్ని కొల్ల గొట్టారు. పోర్టులు, విమానాశ్రయాలు, విద్యుత్, సిమెంట్ తదితర అనేక రంగాలను కబళించారు, సహజ సంపదను దోచేశారు. భూములు, బొగ్గు, సూర్యరశ్మి నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తు.. ఇలా సహజ సంపదను దోచుకున్నారు

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వ హయాంలో మోడీ ఆదేశాలకు లొంగి 7వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని వైసీపీ, జగన్ ప్రభుత్వం కుదుర్చుకున్నది. 1750 కోట్ల రూపాయలు ప్రభుత్వ పెద్దలకు, అధికారులకు ముడుపులు ఇచ్చినట్లు ఆధారాలతో రుజువయ్యింది. ఈ ఒప్పందం వలన 25 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలకు పైగా ప్రజలపై భారం పడ బోతున్నది ,రాష్ట్రానికి నష్టం జరుగుతున్నది. ఈ పాపానికి మోడీ ,జగన్ ప్రభుత్వాలు బాధ్యత వహించాలి, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలి, బాధ్యులైన వారిని శిక్షించాలి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచినా మోడీ జగన్ ప్రభుత్వాలు కుదుర్చుకున్న అవినీతి ఒప్పందాలను కొనసాగించడం శోచనీయం. పైపెచ్చు అదానీ స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టును కొనసాగిస్తూ స్మార్ట్ మీటర్లను శరవేగంగా కూటమి ప్రభుత్వం బిగిస్తూ ఉండటం సిగ్గుచేటు. డేటా సెంటర్, విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరాలను కూటమి ప్రభుత్వం కట్టబెడుతున్నది. కూటమి ప్రభుత్వం అదానీ తో గ్రీన్ ఎనర్జీ పేరుతో ఒప్పందాలను కొనసాగిస్తున్నారు జగన్ ప్రభుత్వ అవినీతి ఒప్పందాలను కూటమి ప్రభుత్వం కొనసాగించడం సిగ్గుచేటు.

అసెంబ్లీ సమావేశాలు సాక్షిగా ఒప్పందాల రద్దు పై ప్రకటన చేయాల్సిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరుమెదపక పోవటం అనుమానాలకు ఆస్కారం కలిగిస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి, స్మార్ట్ మీటర్లు ఆపాలి, విద్యుత్ ఒప్పం దాలు రద్దు చేయాలి. భూముల కేటాయింపులు నిలిపివేయాలి, ఆడానిని బ్లాక్ లిస్టులో పెట్టాలి. కేంద్ర ప్రభుత్వం, మోడీ ,అదానీ తో కుమ్మక్కైన బండారం బట్టబయలైంది, అవినీతిపరులకు కొమ్ము కాస్తున్న బిజెపి నిజస్వరూపం మరోసారి రుజువయ్యింది

బిజెపితో జతకట్టి తెలుగుదేశం ,జనసేన.. మోడీ, అదాని అవినీతిపై నోరు మెదపలేకపోతున్నాయి, అడ్డగోలు ఒప్పందాలను కొనసాగిస్తున్నాయి. సిపిఎం తొలి నుండి సోలార్ విద్యుత్ ఒప్పందాల బండారాన్ని పలుసార్లు నియంత్రణ మండలి ముందు లేవనెత్తింది, వైసీపీ ప్రభుత్వ అడ్డగోలు ఒప్పందాలపై నిలదీసింది, పోరాడింది. ఈనాడు అదానీ, జగన్, మోడీ బండారాలు బట్ట బయలు అయ్యాయి.అవినీతి అదాని స్మార్ట్ మీటర్లను ప్రతి ఇంటిలో, సంస్థలలో ప్రజలే అడ్డుకోవాలి

ఆదాని వంటి కంపెనీలతో గత ప్రభుత్వ అడ్డగోలు, అవినీతి ఒప్పందాల పేరుతో డిసెంబర్ నుండి విద్యుత్ ట్రూ అప్ చార్జీలను కూటమి ప్రభుత్వం పెంచుతున్నది, 6072 కోట్ల రూపాయల భారం, తదుపరి మరో 11862 కోట్ల రూపాయల భారం మోపటానికి రంగం సిద్ధం చేశారు. తక్షణమే ఈ భారాలు ఆపాలి. తమ చిత్తశుద్ధి రుజువు చేసుకోవాలి. స్మార్ట్ మీటర్లను అడ్డుకొని, విద్యుత్ ఛార్జీల పెంపుదలను తిరస్కరించి ప్రజలు.. మోడీ - అదానీ - జగన్ - చంద్రబాబు ప్రభుత్వాలు కుమ్మక్కైన తీరును ఎదుర్కోవాలి. ఈ ఆందోళనలో సిపిఎం నేతలు బోయి సత్యబాబు, బి. రమణ రావు, .దుర్గారావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:

అన్నదాత బాగుంటే రాష్ట్రం బాగుంటుంది... రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది.... అందుకే కూటమి ప్రభుత్వం రైతన్నల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. అర్హులైన రైతులకు దర్శిలో శుక్రవారం ఆమె సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాగనే ప్రకృతి కరుణించింది. పుష్కలంగా వర్షాలు పడ్డాయి. డ్యాములన్నీ నిండాయి. ఇక పంటలు సమృద్ధి పండేలా తాము, వ్యవసాయ అధికారులు మేము పొలం బాట పెట్టాం అని తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు రైతు కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. పంట మద్దతు ధరకు, ఎగుమతులు దిగుమతుల కోసం, నకిలీ విత్తనాలు అరికట్టేందుకు బ్లాక్ మార్కెట్లో ఎరువుల దోపిడీ లేకుండా చూసేందుకు ప్రభుత్వ మానిటరింగ్ చేస్తూ పనిచేస్తోందన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో సకాలంలో ఎరువులు రాష్ట్రానికి అందేందుకు కృషి చేయడంతో పాటు రైతులకు పంటల బీమాను అందజేయడం, వ్యవసాయానికి సబ్సిడీ అందించడం, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తోందని లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ కె.బాలాజీ నాయక్, ఏవో వి.బాలకృష్ణ నాయక్, వీఏఏ డి.అరుణ, తదితర అధికారులు, రైతులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పలాస మూత్ర పిండాల ఆసుపత్రి పనితీరును మెరుగుపరుస్తాం

- త్వరలో సమీక్ష చేసి లోపాలను నివారిస్తాం
- గత ప్రభుత్వ నిర్వాకంతో కుంటుపడ్డ పనితీరు
- 75 శాతం మేర డాక్టర్ల కొరత
- శాసస సభలో ఆందోళన వెలిబుచ్చిన మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,మహానాడు:

శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతంలో తీవ్ర కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న ప్రజానీకానికి చికిత్స అందించేందుకు నిర్మించిన పలాస మూత్ర పిండాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనితీరును మెరుగుపరుస్తామని వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి శాసన సభలో హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం శాసన సభలో సభ్యులు గౌతు శిరీష, కూన రవికుమార్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధాన మిచ్చారు.

జగన్మోహన్ రెడ్డి నిర్వాకం వల్ల 75 శాతం మేర డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నందున ఆశించిన స్థాయిలో ఈ కేంద్రం పనిచేయలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో ఉద్దానంలో పర్యటించి ఆసుపత్రి పనితీరును సమీక్షించడం ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.సరిపడా డాక్టర్లు, నెఫ్రాలజిస్టులు, సిబ్బందిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నియమించలేదని, ఐదేళ్ల కాలంలో దీని పట్ల ఏమాత్రం శ్రద్ధపెట్టలేదని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దానంలో కిడ్నీ సమస్య



ఆందోళనకరమైన విషయమని, దీర్ఘకాలిక సమస్య అని మంత్రి అన్నారు. కిడ్నీ సమస్యలతో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.

ఈ సమస్యపై గతంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు హయాంలో జార్జియా ఇన్స్టిట్యూట్‌తో ఒప్పందాన్ని (ఎంఓయూ) కుదుర్చుకోవడం ద్వారా ఇక్కడ పరిశోధనా కేంద్రాన్ని నిర్మించాలని అప్పట్లో నిర్ణయించారన్నారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ పోరాటం చేయడంతో దీనిపై జగన్మోహన్ రెడ్డి దృష్టిసారించారన్నారు. స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో 2019 డిసెంబరులో ఆర్భాటంగా జగన్మోహన్ రెడ్డి అక్కడ కిడ్నీ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించారే తప్ప సరిపడా వైద్య నిపుణుల్ని, సిబ్బందిని నియమించలేదన్నారు.

ఆరుగురు నెఫ్రాలజిస్టులకు గాను కేవలం ఒక్కరే అక్కడున్నారని, యూరాలజీలో ఆరుగురు అవసరం ఉండగా, నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అనిస్తీషియా 8 మందికి ఆరుగురు, రేడియాలజిస్టులు నలుగురు ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా లేరన్నారు. అన్ని విభాగాల్లోనూ మొత్తం 61 మంది కావాల్సి ఉండగా, కేవలం 17 మంది మాత్రమే ఉన్నారనీ, 44 పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి వివరించారు. 75 శాతం మేర పోస్టుల్ని భర్తీ చేయకుండా, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా దీనిపై జగన్మోహన్ రెడ్డి దృష్టి సారించలేదన్నారు.

అక్కడి నీటిలో భార లోహాలు(హెవీ మెటల్స్), సిలికా, పురుగు మందుల అవశేషాలు, తీవ్రమైన డీహైడ్రేషన్ తదితర సమస్యలున్నట్లు నిపుణుల బృందం గుర్తించిందని, ప్రధానంగా జెనిటిక్స్ సమస్యలున్నట్లు కూడా గుర్తించారని మంత్రి వివరించారు. ఇక్కడి ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందని, సురక్షితమైన నీరు వాడాలని మంత్రి తెలిపారు. ఇక్కడున్న కొరతల్ని తీర్చేందుకు చర్యలు చేపడతామన్నారు.

అధికారులతో మాట్లాడి అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బయటినుండి వచ్చి అక్కడ పనిచేసేందుకు స్పెషలిస్టులు సుముఖంగా ఉండకపోవచ్చని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇన్సెంటివ్స్ ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. స్పెషలిస్టుల టీచింగ్ అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలని సభ్యులు అడిగారని, ఇప్పటికే ఇది శ్రీకాకుళం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్నందున స్పెషలిస్టులకు టీచింగ్ అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు.

ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద 53, ఎన్టీఆర్ వైద్యసేవ కింద 217 డయాలసిస్‌కేంద్రాలు పనిచేస్తున్నాయని, అమదాలవలసలో కూడా డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఉద్దానం కిడ్నీ సమస్యపై పూర్తి స్థాయిలో సర్వే చేయించి శాస్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ సభకు తెలిపారు.

జన్యుపరమైన అధ్యయనం, పరిశోధనల కోసం అమెరికాలోని హార్వర్డ్ యూనివర్శిటీతో ఒప్పందాన్ని (ఎంఓయూ) కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. డయాలసిస్ రోగులకు ఇప్పటికే రూ. 10,000 ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందని, మందుల వాడకానికి కూడా రూ.5,000 ఇస్తే బాగుంటుందని సభ్యులు చేసిన సూచనను పరిగణలోకి తీసుకుని, ఆర్థిక శాఖతో సంప్రదించాక దీనిపై తగిన నిర్ణయాన్ని తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## మత్స్య సంపదకు విఘాతం కలగకుండా కాలుష్య నివారణ చర్యలు

- మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా ఇస్తాము
- మత్స్యకార ప్రతినిధులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మంగళగిరి, మహానాడు:

పర్యావరణాన్ని పరిరక్షించుకొంటూనే పారిశ్రామిక అభివృద్ధి సాధించాలి.. ఈ క్రమంలో మత్స్యకారుల జీవనోపాధులకు ఇబ్బందులకు లేకుండా చూస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. సముద్ర తీరం వెంబడి ఉన్న పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధి చేసి, నిర్దేశిత ప్రాంతంలోనే వాటిని వదిలేలా చూడటం ద్వారా మత్స్య సంపదకు విఘాతం కలగకుండా చర్యలు చేపడతామన్నారు.

శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. చమురు సంస్థలు సహజ వాయు నిక్షేపాల కోసం సాగిస్తున్న తవ్వకాల మూలంగా చేపల వేటకు ఇబ్బందులు వస్తున్నాయని, మత్స్య సంపద దెబ్బ తింటుందనీ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పరిహారం ఇచ్చారని... మరికొన్ని చోట్ల ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మత్స్యకారులకు గత ప్రభుత్వంలో సబ్సిడీలు కూడా సక్రమంగా అందలేదని తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మత్స్యకార ప్రతినిధులు తెలిపిన



సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తగిన కార్యాచరణ సిద్ధం చేస్తుందన్నారు. చమురు కంపెనీలు నుంచి ప్రభావిత ప్రాంతాలు అన్నింటా పరిహారం అందేలా చూస్తామని, అధికారులతో సమీక్ష చేపడతామని తెలిపారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఓషనోగ్రఫీ ప్రొఫెసర్లు, మత్స్య శాస్త్ర నిపుణులు, సంబంధిత అధికారులతో అధ్యయనం చేయించడంతో పాటు, ఫిషరీష్, ఇండస్ట్రీస్, పీసీబీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, దాట్ల బుచ్చిబాబు, పంతం నానాజీ, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, మత్స్యకార ప్రతినిధులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 23, నవంబర్ 2024 ||

## విశాఖలో జీవి రెడ్డి సుడిగాలి పర్యటన

**విశాఖ,మహానాడు:** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ చైర్మన్ విశాఖలో జీవి రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ చైర్మన్‌గా తొలిసారి విశాఖ వచ్చిన జీవి రెడ్డి ఫైబర్ నెట్వర్క్ ఆపరేషన్స్ సెంటర్‌ని పరిశీలించారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఉన్న ఏపీ ఫైబర్ నెట్ కార్యాల





యాన్నిపరిశీలించి ఫైబర్ నెట్ ఉద్యోగులతో కాసేపు ముచ్చటించారు.

ఏపీ ఫైబర్ నెట్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ ఫైబర్ నెట్ లో బాక్సుల కొరత ఉందని త్వరలో ఆపరేటర్లకు ఫైబర్ నెట్ బాక్సులు అందిస్తామని హామీ ఇచ్చారు అలాగే ఏపీ ఫైబర్ నెట్ కు సంబంధించి ఆపరేటర్లు ఎలాంటి భయాందోళనలు పెట్టుకోవద్దని త్వరలోనే ఏపీ ఫైబర్ నెట్ నెట్ వర్క్ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.




## దోహా వేదికగా వైభవంగా ప్రారంభమైన 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

**ఖతార్:** దోహా వేదికగా జరుగుతున్న 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది ప్రపంచం నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, సాహితీ వేత్తలు, కవులు, రచయితలు, వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సదస్సును ప్రారంభించారు.

తెలుగు గడ్డకు దూరంగా నివసిస్తున్నా, భాషాభిమానంతో వంగూరి ఫౌండేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించటం అభినందనీయమని వెంకయ్య నాయుడు కొనియాడారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సాహితీ సౌరభాలు వెదజల్లేలా దోహా వేదికగా 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు.

ఖతార్ దేశంలో భారత రాయబారి విపుల్‌కు పలు హిందీ, తెలుగు గ్రంథాలను యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ బహూకరించారు. వంగూరి ఫౌండేషన్ అధ్యక్షులు వంగూరి చిట్టెన్ రాజు అనారోగ్యం వలన వీడియో సందేశం పంపారు. దర్శక నిర్మాత వై వి యస్ చౌదరి, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, ఆంధ్ర కళా వేదిక అధ్యక్షులు భాగవతుల వెంకప్ప తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుండగా పలువురు ప్రముఖులు ప్రసంగాలు చేయనున్నారు.

## ప్రజావాణి వల్ల అందిన ఎలక్ట్రికల్ ఆటో

- ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారుడు మేథరి అశోక్
- ఎలక్ట్రికల్ ఆటోలో ప్రయాణించిన చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి ప్రజావాణి వల్ల హైదరాబాద్ లోని ఎర్రగడ్డకు చెందిన ఎస్సి యువకుడు మేథరి అశోక్ కు స్వయం ఉపాధి కోసం ఎలక్ట్రికల్ ఆటో సకాలంలో అందింది. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్





లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఆటోను అశోక్ తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లను ఎలక్ట్రికల్ ఆటోలో ఎక్కించుకొని అశోక్ సవారి చేశారు. ఎలక్ట్రికల్ ఆటో పొందిన మేథరి అశోక్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

హైదరాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధి కోసం మేథరి అశోక్ కు ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసేందుకు రుణం మంజూరు అయింది. అయితే వాహనాల డీలర్ వద్ద ఎలక్ట్రికల్ ఆటో రిలీజ్ కోటా మించి పోవడం వల్ల ఆటోఇవ్వడం కుదరదని డీలర్ చెప్పారు. దీంతో అశోక్ ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో తన పరిస్థితిని వివరిస్తూ మూడు వారాల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎలక్ట్రికల్ ఆటోను రిలీజ్ చేయించారు. ఎలక్ట్రికల్ ఆటోద్వారా రోజుకు కనీసం ఒక వేయి రూపాయలు సంపా దించుకుంటున్నట్లు మేథరి అశోక్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డికి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌కు అశోక్ ధన్యవాదాలు తెలిపారు.

# అత్యాచార భారతం.. బెయిల్ బాగోతం..

### ◆ వద్దంటే వద్దు..!

విశాఖలో లా కళాశాల విద్యార్థిని గ్యాంగ్ రేపు కేసులో మొన్న నవంబర్ 18న అరెస్టయిన నలుగురు నిందితులకు బెయిల్ ఇప్పించడానికి లాయర్లు ఎవరూ ముందుకు రాకూడదని విశాఖ బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగ్గ నిర్ణయం..

ఇలాంటి కేసులలో ఇది ఒక మంచి ఆరంభం కావాలని..ఈ తరహా నేరాలు ఎక్కడ ఎప్పుడు జరిగినా బెయిల్ ఇప్పించడం. నిందితుల తరపున కేసులు వాదించడం తదితర కార్యక్రమాలకు లాయర్లు దూరంగా ఉంటే బాధితులకు ఖచ్చితంగా సత్వర న్యాయం లభించడమే గాక ఇలాంటి అకృత్యాలకు తెగబడ్డానికి జనం భయపడే పరిస్థితులు ఏర్పడి ఈ తరహా నేరాల సంఖ్య కొంతైనా తగ్గ ముఖం పడుతుందనడంలో సందేహం అవసరం లేదు. నిందితులకు ఈ నిర్ణయం చెంపపెట్టు కావాలి..

ఇక్కడొక మాట..విన్నపం కూడా..విశాఖ ఉదంతంలో బాధితురాలు లా విద్యార్థి గనక న్యాయవాదులు సంఘీభావంతో ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని భావించవచ్చు..ఇంతకంటే ఘోరమైన నేరాలు..ముఖ్యంగా అత్యాచార కేసుల విషయంలో దేశంలో ఎక్కడా కూడా నిందితుల తరపున బెయిల్ పిటిషన్ దాఖలు చేయరాదని..కేసు వాదించకూడదని న్యాయవాదులు నిర్ణయం తీసుకోవడం జరగడం లేదు.వ్యక్తిగతంగా నిబద్ధత ఉన్న లాయర్లు..లేదా కేసులో నిందితులను బయట పడేసే అవకాశం లేక న్యాయవాదులు దూరంగా ఉంటున్నారు.

మన దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయంటే.. ఎలాంటి నేరం చేసినా మొదట దొరక్కుండా తప్పించుకోవచ్చు.. దొరికి అరెస్టు అయినా బెయిల్ తెచ్చుకుని మళ్ళీ కేసు ముగిసే వరకు యధేచ్ఛగా బయట తిరగవచ్చు..ఆ క్రమంలో బాధితుల కుటుంబాలను బెదరించడమో .. డబ్బులు ఇచ్చి లొంగదీసుకుని కేసు ఉపసంహరించుకునేలా చేసుకోవడం ఈ పరిపాటైపోయింది.

ఇలా బెయిల్ పిటిషన్ వేయకూడదని లాయర్లు నిర్ణయించడం ఇంతకు ముందు కూడా కొన్ని సందర్భాల్లో జరిగినా అది ఇంతవరకు ఒక సంప్రదాయం..లేదంటే ఖచ్చితమైన నియమనిబంధనగా మారింది లేదు.ఇప్పుడు విశాఖలో ఈ తరహా నిర్ణయం ఏకగ్రీవంగా జరిగి నిర్ద్వంద్వంగా అమలవుతున్న నేపథ్యంలో ఇదే స్ఫూర్తి దేశం మొత్తానికి అంది అన్ని చోట్ల ఇలాంటి



సంప్రదాయం అమల్లోకి వస్తే అది స్వతంత్ర భారతంలోనే అత్యంత చారిత్రక నిర్ణయంగా..పరిగణించవచ్చు..!

#### అలా జరిగేనా..ఇది సాధ్యమేనా?

అత్యాచారం..మానభంగం అనే కాదు ఎంతటి తీవ్రమైన నేరాల విషయంలోనైనా పాలీసులు అరెస్టు చేసిన తర్వాత క్షణాల మీద లాయర్లు రంగంలోకి దిగి నిందితులను బెయిల్ పై బయటకు తీసుకురావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ విషయంలో టెర్రరిస్టు కేసులు కూడా మినహాయింపు కాదు.సరే..ఇదంతా న్యాయవాదుల వృత్తిపరమైన అంశంగా భావిస్తూ మరీ లోతుకు వెళ్లకుండా వారి విచక్షణకే విడిచిపెడదాం. ఇప్పుడు అంశం అత్యాచార కేసుల్లో నిందితులకు బెయిల్ ఇప్పించడం..

నిర్భయ.. దిశ వంటి తీవ్రమైన కేసులు ..సంచలన ఉదంతాల్లో కూడా అత్యంత పేరు ప్రతిష్టలు కలిగిన లాయర్లు రంగంలోకి దిగి నిందితులకు బెయిల్ ఇప్పించడమే గాక వారిని కేసుల నుంచి విముక్తి చెయ్యడం కోసం తమ శక్తి యుక్తుల్ని ఉపయోగించి వాదించటం మనం చూస్తూనే ఉన్నాం.కొన్ని సందర్భాల్లో అదే న్యాయవాదులు గెలుస్తున్నారు కూడా.. ఇలాంటి కేసుల్లో ఎలా గెలుస్తున్నారు.. లోపల ఏం జరుగుతోంది అన్న మూలాల్లోకి ఇప్పుడైతే వెళ్ళబోవడం లేదు.

ఇలా జరుగుతూ ఉంటే బాధితులకు న్యాయం జరిగేదెలా .. నేరాలు ఆగేది ఎలా.. ఈ వేద భూమిలో ఆడకూతుర్లకి రక్షణ ఎక్కడ? ధైర్యంగా తిరిగే ఆరోజు వచ్చేది ఎప్పుడు? ఒక్క న్యాయవాదులనే కాదు.. న్యాయమూర్తులు.. న్యాయనిపుణులు.. ప్రభుత్వాల్లోని పెద్దలు.. చట్ట సభలు..మొత్తం జాతి సమిష్టిగా నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇది..

లేదంటే 2021 నాటికే ..గంటకు 96 రేప్ కేసులు..49 ఇతర నేరాలు మహిళల పట్ల జరుగుతున్న ఈ వేదభూమిలో వర్తమానం ఇంకెంత దుర్భరంగా మారి ఉందో.. భవిష్యత్తు ఎలా ఉండ బోతోందో ఊహించడానికే భయం వేస్తోంది.. ఇది చాలదన్నట్టు ఇటీవలి కాలంలో ప్రపంచమే తెలియని చిన్నారులపై కూడా అకృత్యాలు పెరిగిపోతూ ఉండడం మరీ పెరిగిపోతున్న విపరీత ధోరణి.

ఇదే పైశాచికం కొనసాగితే బాపూజీ అప్పుడెప్పుడో చెప్పినట్టు అర్థరాత్రి ఆడది ఒంటరిగా తిరగడం మాట అటుంచితే, పట్టపగలు కూడా రోడ్డుపైకి వచ్చే పరిస్థితి ఉండదు. అంతే కాదు.. పిల్లలు..వృద్ధ మహిళలకు సైతం రక్షణ ఉండని దారుణమైన రోజులను భావి తరాలు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

తస్మాత్ జాగ్రత్త..!.

**(న్యాయవాదులకు క్షమాపణలు.. ఆవేదనతో)**

**- సురేష్, జర్నలిస్ట్**
**9948546286,**

# కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు పూర్వ వైభవం తీసుకువస్తాం

- ఏపీ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి

**విజయవాడ, మహానాడు:** తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించడంలో తన వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి అన్నారు. సమితి చైర్ పర్సన్ గా తేజస్వి హరిత బెర్మ్ పార్క్ లో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ కూడా రాజకీయాల్లోకి వచ్చి సమాజానికి సేవచేయడానికి చాలా మంది ఆలోచిస్తున్నారన్నారు. అలా నాకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి ఆశయాలకు ఆకర్షితులైన వ్యక్తి గా నాకు ఈ అవకాశం రావడం చాలా సంతోషమన్నారు. పదవికి ప్రొఫెషనలిజమ్ ను జోడించాల్సిన అవసరం ఉందన్నారు.

వందల మంది ప్రొఫెషనల్స్ వల్ల నాకు ఈ అవకాశం వచ్చిందని ఇది వారందరికీ దక్కిన గౌరవంగా నేను భావిస్తున్నానన్నారు. ఐటీ ఉద్యోగులు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటూ ఎక్కువ సమయం పనిచేస్తారన్నారు. ప్రొఫెషనల్స్ కు ప్రతి రోజూ ఉదయం 8.30 గంటలకే రోజువారీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని.. ఎక్కువ మంది ప్రొఫెషనల్స్ ను రాజకీయాల్లో ఎలా తీసుకురావాలో ఆలోచిస్తామన్నారు. నాకు వచ్చిన పదవి ప్రొఫెషనల్స్ కు ఇచ్చిన గౌరవంగా భావిస్తానన్నారు. ఏ పని చేసినా పూర్తి బాధ్యతతో పని చేయమని ముఖ్యమంత్రి చెప్పిన విధంగా సంస్కృతి, సాంప్రదాయాలను ఖచ్చితంగా పాటిస్తానన్నారు. దేశ, విదేశాల్లో మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రమోట్ చేయాల్సిన అవసరం మనపై ఉందని దీనికి సాంకేతికతను జోడించాల్సి అవసరం ఉందని. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కష్టించి పనిచేస్తానన్నారు. ఉప సభాపతి రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ ఐటీ రంగంలో రాణించి... రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు హైద్రాబాద్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై



ఉన్న గౌరవాన్ని తెలిపిన ఐటి ప్రొఫెషనల్స్ సభ సక్సెస్ కావడంలో ముందున్న వ్యక్తి తేజస్విని అని అన్నారు. రాబోయే రోజుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేసి ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. నాకు కూడా మన సంస్కృతి సంప్రదాయాలు అంటే ఎనలేని అభిమానమన్నారు.. కల్చర్ క్వీన్ గా తేజస్విని పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళలు, సంస్కృతికి పెట్టింది పేరన్నారు. ఐటీ రంగానికి చెందిన తేజస్విని సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా సృజనాత్మకతను వెలికితీసి తన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తారని భావిస్తున్నా అన్నాను. సాంస్కృతి వైభవం కోసం తేజస్విని, జానపద కళల కోసం గుమ్మడి గోపాల కృష్ణ ఇరువురూ కలిసి పని చేసి రాష్ట్రానికి సాంస్కృతిక పునర్ వైభవం తెచ్చేలా కృషి చేస్తారన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తేజస్విని తో చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు.

కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు అశోక్ బాబు, శాసన సభ్యుడు వర్ల కుమార్ రాజా, కామినేని శ్రీనివాస్, ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ జెట్పీ చైర్ పర్సన్ గద్దే అనురాధ, మాల్యాద్రి, పట్టాభిరమ్, ఆనం వెంకటరమణ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎంఎల్ఏ కృష్ణ రంగా రావు, ఎంఎల్‌సి దువ్వాడపూ రామరావు, నాయకులు జె.జనార్ధన్ రావు, బాల కోటయ్య, ఎక్స్ ఎంపీ కనకమెడల రవీంద్ర, సీఈవో శ్రీనివాస్ తదితరలు చైర్ పర్సన్ ను అభినందించిన వారిలో ఉన్నారు.

# మాల్యా కొంప కొల్లేరు చేశారు... ఇప్పుడిక అదానీ వంతా?

(మంచాల శ్రీనివాసరావు)

విజయ్ మాల్యాని మన నోటితోనే తిట్టించారు. ఇప్పుడు గౌతం అదానీ వంతు వచ్చింది. అదానీ 2 వేల కోట్లు భారత ప్రభుత్వ అధికారులకి లంచం ఇచ్చి ప్రాజెక్టులు తెచ్చుకున్నాడు అని అమెరికా ఆరోపణ. అదానీ కంపనీల్లో తమ దేశీయులు ఇన్వెస్ట్ చేశారు కాబట్టి అదానీని తద్వారా ఇండియా మార్కెట్ ని కూలదోచి, మన వాళ్ళతోనే అదానీని తిట్టిస్తారు.





అయితే వాళ్ళ చేతులకి ఏమీ అంటుకోదు, మన దగ్గర అదానీ మీద, టాటాల మీద, బిర్లాల మీద ఏడ్చేవాళ్ళు చాలా మంది ఉన్నారు. కుక్కకి చెడ్డది అని పేరు పెడితే చాలు, జనాలే రాళ్ళు వేసి చంపుతారు అంటాడు ఒక రోమన్ తత్వవేత్త.

అదానీ గురించి తర్వాత పోస్ట్ లో చూద్దాం. విజయ్ మాల్యాని ఎలా నాశనం చేశారో ఒకసారి చూస్తే!

యునైటెడ్ స్పిరిట్స్ అనేది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆల్కహాలిక్ బీవరేజెస్ కంపనీ. బెంగుళూరులోని విట్టల్ మాల్యా రోడ్ లో విజయ్ మాల్యా టవర్స్ లో ఒక అంతస్థులో ఉంటుంది దాని హెడ్ క్వార్టర్స్.

దానికి గతంలో విజయ్ మాల్యా చైర్మన్ గా పనిచేశాడు. ప్రస్తుతం యునైటెడ్ బీవరేజ్ కి అతనే చైర్మన్. నాకు తెలిసి ఇండియన్ మార్కెట్ లో ఇప్పటికీ 40% బ్రీవింగ్ అతని కంపనీలదే. కింగ్ ఫిషర్ లాంటి బీర్లు, ఫేమస్ లిక్కర్ బ్రాండ్స్ 79 యునైటెడ్ బ్రీవరీస్ వారే తయారు చేస్తారు, అవి ప్రపంచంలో ఉన్న 200 దేశాల్లోని 150 దేశాలకి పైగా అమ్ముడుపోతాయి. మన దేశం నుంచి ప్రపంచ దేశాలకి ఎగుమతి అయ్యేవాటిల్లో అత్యంత నాణ్యమైనవి కింగ్ ఫిషర్ బీర్లే. వీటి అన్నిటికి అధిపతి విజయ్ మాల్యా గారు,

2007 ప్రాంతంలో మన దేశంలో 70% వరకు ఆల్కహాలిక్ వ్యాపారం మార్కెట్ షేర్ అతని ఆధీనంలోనే ఉండేది. బీర్లలో కింగ్ ఫిషర్ లైట్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ ఆ రోజుల్లో నంబర్ వన్. నూతనంగా ఆలోచించి స్వదేశీ ఎయిర్ లైన్స్ ఉండాలి అనుకొని కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ స్థాపించాడు. నాలుగు విమానాలతోనే ప్రారంభించాడు బొంబాయి నుంచి ఢిల్లీకి. ఆ తర్వాత చిన్నగా విస్తరించుకుంటూ ఇంటర్నేషనల్ కింగ్ ఫిషర్ విమాన సేవలని కూడా ప్రారంభించాడు. ఒక అమెరికన్ వ్యాపారవేత్త దానిలో ప్రయాణించి ఇలాంటి ఆధునిక సదుపాయాలు ఉన్న ఎయిర్ లైన్స్ నా జీవితంలో చూడలేదు, ఇది ఇండియన్ ఎయిర్ లైన్స్ అని నాకు తెలియదు, చాలా అద్భుతంగా ఉంది కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ అని చెప్పటం నాకు ఇంకా గుర్తు.

2008 లో వచ్చిన ఆర్థిక మాంద్యం వలన ఓడలు బండ్లు అయ్యాయి, బండ్లు ఓడలు అయ్యాయి (చైనా సూపర్ పవర్ అయ్యింది అప్పుడే). విజయ్ మాల్యా గారి నూతన ఆలోచనా విధానం వలన అంత పెద్దగా ఏమీ నష్టపోలేదు కానీ ప్రపంచ విమాన రంగంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి,

విదేశీ శక్తుల చూపులు ఇండియా వైపు పడ్డాయి. ఇతిహాద్ అనే అరబ్బు విమాన సంస్థ మరియూ ఇతరులకి జరిగిన పోటీలో ఇంకా ఆర్థిక మాంద్య ఛాయలు వలన, ఎయిర్ పోర్ట్స్ లో పెంచిన ట్యాక్స్ వలన, క్రూడ్ ఆయిల్ ధరలు విపరీతంగా పెరగటం వలన కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ కొంత నష్టాల్లోకి పోయింది,

నాకు తెలిసి 6000 కోట్లు బ్యాంక్ నుంచి అప్పు తీసుకున్నాడు, అది వడ్డీతో 9000 కోట్లు అయ్యిందో లేక ఖచ్చితంగా ఎంత, ఎలా అప్పు తీసుకున్నాడో అతని లాయర్లకి, ఆడిటర్ల కి బ్యాంకులకి మాత్రమే తెలుసు.

ఆ తర్వాత జరిగిన పరిణామాలు, వెనక జరిగిన కుట్రలు తెలియాలి అంటే, ఆ రోజుల్లో మేము బార్ కి వెళ్ళి 4 కింగ్ ఫిషర్ బీర్లు తెమ్మని అంటే కింగ్ ఫిషర్ బీర్లు లేవు సార్, బడ్ వైజర్, కరోనా లైట్ ఉంది అన్నాడు. అవి అన్నీ పాశ్చాత్య బీర్లు. బయట దేశాల్లో తాగేవాళ్ళు అక్కడి వాతావరణానికి అనువుగా చాలా మైల్డ్ గా ఉంటై.

వాళ్ళు ప్రతిరోజూ లేదా వారం మనం మంచినీళ్ళు తాగేటట్లు వాళు ్ళ బీర్లు తాగుతారు. అవి ఎందుకు మన దేశ మార్కెట్ లోకి వచ్చాయో నాకు తెలియదు, ఎలా వచ్చాయో నాకు తెలియదు. మన బీర్లు మాయమయ్యి పాశ్చాత్య బీర్లు భారత మార్కెట్ లోకి ఎంటర్ అయ్యాయి.

మామూలు లిక్కర్ షాప్ వాళ్ళే కోటానుకోట్లు సంపాదిస్తుంటే 70% ఇండియన్ మార్కెట్ లో ఆల్కహాల్ ని తయారు చేసే విజయ్ మాల్యా గారు పాపం ఎందుకు బ్రిటన్ వెళ్ళాల్సి వచ్చిందో నాకు తెలియదు. ఆ తర్వాత 40% మాత్రమే మార్కెట్ ని ఏలటం, మిగతా 60% లో హీనంగా ఉండే పాశ్చాత్య లోక్వాలిటీ ఫారెన్ బీర్లు, బ్రాండ్స్ రావటం ఏందో ఎంత ఆలోచించినా నాకు దాని వెనక ఏమి జరిగిందో తెలియదు.

అమెరికాలో డెట్రాయిట్ నగరాన్ని మోటర్స్ నగరం అంటారు. ఎక్కువ కార్లు తయారు చేసే కంపనీస్ అక్కడ ఉంటై. ముఖ్యంగా జనరల్ మోటర్స్, అమెరికన్ బ్రాండ్స్ ఫోర్డ్ మొదలగునవి ఉంటై. అయితే 2008 లో వచ్చిన ఆర్థిక మాంద్యం వలన దెబ్బతింటే అక్కడి ప్రభుత్వం జపాన్ టయోటా కార్లని ఎదుర్కోవాలన్నా, కొరియా కియా మోటర్స్ ని, హ్యుండయ్ ని ఎదుర్కోవాలన్నా స్వదేశీ వాటిని ప్రోత్సహించాలని కొన్ని మిలియన్స్, బిలియన్స్ సహాయం చేశారు. బ్రోతల్ కంపనీస్ నష్టాల్లో ఉంటే వాటికి కూడా కొంత సహాయం చేశారు అక్కడ.

మన దగ్గర రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా పాశ్చాత్య కియా మోటార్స్, అమెజాన్ లాంటివి వస్తుంటే అలాంటి వాళ్ళకి వేల కోట్ల భూములు, మిగతా సదుపాయాలు కల్పించటం మనం చూస్తూనే ఉన్నాం. మరి విజయ్ మాల్యా సొంత వాడు అవటం అతను చేసిన తప్పా..?

స్వదేశీ బీర్లని క్వాలిటీతో ప్రపంచం అంతా విస్తరింప చేయటం అతను చేసిన తప్పా..? అమెరికా, బ్రిటన్ అమ్మా మొగుడు లాంటి అత్యాధునిక ఇండియన్ కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ స్థాపించటం అతను చేసిన తప్పా..? అన్నిటికి మించి నష్టాల్లో ఉన్న ఎయిర్ ఇండియాకి సహాయం చేయటం అతని తప్పా..?

బ్యాంకుల దగ్గర తీసుకున్న ఎమౌంట్ ఖచ్చితంగా అతను కట్టాల్సిందేబీ కానీ దానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేసి ఉంటే ఇప్పుడు భారతీయ బ్రాండ్ లక్షల కోట్లు సంపాదించి ఉండేది మరియూ ప్రపంచంలో అత్యాధునికమైన విమాన సంస్థల్లో మన కింగ్ ఫిషర్ ఉండేది.

ప్రస్తుతం కింగ్ ఫిషరే కాదు చాలా దేశీయ విమాన సంస్థలు మూసి వేయాల్సి వచ్చింది. ఆ స్థానంలో విదేశీ సంస్థలు ప్రవేశించాయి.

విజయ్ మాల్యా గారి తండ్రి విట్టల్ మాల్యా గారు కూడా పెద్ద వ్యాపార వేత్త. బెంగుళూరులో విట్టల్ మాల్యా రోడ్, UB సిటీ మాల్, UB టవర్స్, ఇంకా యునైటెడ్ బ్రీవరీస్ అన్నీ వాళ్ళవే. కలకత్తాలోని మంచి కాలేజ్ లో చదువుకున్నాడు విజయ్ మాల్యా. నాణ్యతకి మొదటి స్థానం ఇచ్చే మనిషి. మర్డర్లు చేయలేదు, మాన భంగాలు చేయలేదు. నాకు తెలిసిన విజయ్ మాల్యా దేశీయ క్వాలిటీ దేశీయ ప్రొడక్ట్స్ ని మాత్రమే తయారు చేశాడు.

అతని మీద కేసుల విషయంలో నేను వ్యాఖ్యానించదలచుకోలేదు. అవి కోర్టుల్లో ఉన్నై కానీ విదేశీయుల కుట్రల్లో మనం కూడా ఇరుక్కుపోయి దొంగ మల్లయ్య అని పేపర్లు, TVలు హెడ్డింగ్స్ పెడుతుంటే మనస్సుకి చాలా బాధ అనిపించింది, మన కంటిని మనమే పొడుచు కుంటున్నామన్న సోయి కొంచెమైనా ఉందా అనిపిస్తుంది.

ఏమైయితేనేం విజయ్ మాల్యాని విజయవంతంగా తొక్కేశారు. మన క్వాలిటీ బీర్ల స్థానంలో ఎందుకూ పనికి రాని ఫారిన్ బీర్లు, ప్రధానంగా అమెరికన్ బీర్లు ఇప్పుడు ప్రతి లిక్కర్ షాప్ లో అమ్ముడుపోతున్నై. అవే ఉంటున్నై కాబట్టి చచ్చినట్లు అవే తాగాలి. మన నాణ్యమైన ఎయిర్ లైన్స్ నాశనం అయ్యింది. కొందరు విజయ్ మాల్యా మీద అనునిత్యం ఏదో రకంగా ఏడుస్తూనే ఉంటారు.

ఇప్పుడు గౌతం అదానీ వంతు వచ్చింది. దీనమ్మా జీవితం, 2 వేల కోట్లు అంటే – కొండాపూర్ లో కుక్కని కొట్టినా వస్తై కదరా అయ్యా! అయినా, కొట్టండ్రా డప్పులు, తిట్టండ్రా అదానీని!

గౌతం అదానీగారు 2 వేల కోట్లు లంచం ఇచ్చారు అని ఆరోపణ చేసి భారత మార్కెట్ కి 5 నుంచి 10 లక్షల కోట్ల నష్టం చేశారు. అది అంతా సామాన్య ప్రజల డబ్బే. భవిష్యత్ లో ఫారిన్ ఇన్వెస్టర్స్ ఎక్కువ రాకుండా ఇంకో 50 లక్షల కోట్ల నష్టం. అయినా పర్వాలేదు, మనం ఒకరిమీద పడి ఏడ్వాలి అంటే గౌతం అదానీని తిట్టాల్సిందే, విజయ్ మాల్యాని తిట్టాల్సిందే!

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 23, నవంబర్ 2024 ‖


ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు దాతలు విరాళం అందించారు. సీఎం చంద్రబాబును కలసి దాతలు చెక్కులు అందించారు. నరెడ్కో(నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్మెంట్ కౌన్సిల్) రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, సభ్యులు కలిసి రూ.75 లక్షలు, ఏపీ హెూటల్స్ అసోసియేషన్ సభ్యులు రూ.25 లక్షలు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.



35

## ప్రజల బతుకు వివరాలు బట్టబయలు చేయడమేనా మీ సర్వే లక్ష్యం?

- కుటుంబ సర్వే దరఖాస్తులు నడిరోడ్డుకు చేరడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

హైదరాబాద్: నాడు నడిరోడ్డు ఎక్కిన ప్రజాపాలన దరఖాస్తులు. నేడు మళ్ళీ నడి రోడ్డుపై ఇంటింటి కుటుంబ సర్వే పత్రాలు. ప్రజల వివరాల సేకరణ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదీ మరో నిదర్శనం. రోడ్ల పై తెలంగాణ ప్రజల బతుకు వివరాలను బట్టబయలు చేయడమేనా మీ సర్వే లక్ష్యం? సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వచ్చిన వివరాల భద్రత డొల్ల అని స్పష్టమవుతున్నది. సైబర్ మోసగాళ్ల చేతికి ఈ వివరాలు చిక్కితే ప్రజల పరిస్థితి ఏమిటి? ప్రజల గోప్యతా హక్కుకు భంగం కలిగించేలా ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటన పట్ల సీరియస్ గా స్పందించాలని, ప్రజల వివరాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## బావిలో మృతదేహాలు వెలికితీత



వినుకొండ, మహానాడు: వినుకొండ మండలం నడిగడ్డ గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం స్నానానికి వెళ్లిన ఇద్దరు మాల ధరించిన స్వాములు ప్రమాదవశాత్తు నేల బావిలో పడి పోయారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని నీటిని మోటార్ల ద్వారా బయటకు తోడారు. అనంతరం కొంత నీరు తోడిన తర్వాత బావిలో పడిన వారి మృతదేహాలను గుర్తించి బావిలో నుంచి బయటకు తీశారు.



పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, ఈ రోజు గౌరవనీయ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని మరియు డిప్యూటీ స్పీకర్ రఘురామరాజుని అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.



అసెంబ్లీ స్పీకర్ చాంబరులో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో హిందుపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సరదా సన్నివేశం



ముఖ్యమంత్రి సహాయ నిధికి రాయదుర్గ నియోజకవర్గానికి చెందిన డ్వాక్రా మహిళలు రూ.9 లక్షల విరాళాన్ని అందించారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి చెక్కు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు.





అసెంబ్లీలో వివిధ కమిటీల సభ్యుల ఎన్నిక పోలింగ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . మూడు కమిటీలకు ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం.





ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఫైనాన్షియల్ కమిటీలకు సభ్యులను ఎన్నుకునేందుకై రాష్ట్ర శాసనసభ కమిటీ హాల్లో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు.



## హస్తకళలు, చేనేతకు పూర్వ వైభవం తెస్తున్నాం

- త్వరలో విదేశాల్లోనూ ఎగ్జిబిషన్ల ఏర్పాటు
- సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎన్‌డీఏ ప్రభుత్వం కృషి
- మరుగున పడిన కళలకు జీవం పోస్తున్నాం
- రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత



విజయవాడ, మహానాడు: హస్తకళలు, కళాకారులకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని.. త్వరలో విదేశాల్లోనూ ఎగ్జిబిషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.



విజయవాడ, పటమటలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో లేపాక్షీ గాంధీ శిల్ప బజార్‌ను మంత్రి సవిత.. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యుడు గద్దె రామ్మోహన్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీ హెచ్‌డీసీ) లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం.విశ్వ, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య,తిరునూరి జ్యోత్స్న తదితరులతో కలిసి ప్రారంభించారు. శుక్రవారం నుంచి డిసెంబర్ 1వరకు హస్తకళాభిమానులను అలరించేందుకు దాదాపు 100 స్టాళ్లతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు కళానైపుణ్యంతో తయారుచేసిన వస్తువులను ప్రదర్శన, అమ్మకాలకు అందుబాటులో ఉంచారు. వాటిని మంత్రి సవిత.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తిలకించారు.

ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు తదితరాలతో ఏర్పాటు చేసిన స్టాళ్ల ఏర్పాటుదారులతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి దిశానిర్దేశం మేరకు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎన్‌డీయే ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని.. మరుగునపడిన కళలకు జీవం పోస్తోం దని పేర్కొన్నారు. హస్తకళలను, చేనేతను ప్రోత్సహిం చాల్సిన అవసరం ప్రతిఒక్క కరిపైనా ఉందన్నారు.

చేయిచేయి కలిపి స్వర్ణాంధ్ర ఏ 2047 సాధనకు కలిసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అయిదు నెలల కాలంలోనే మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో మూడు ప్రదర్శనలను ఏర్పాటు చేశామని.. రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని వివరించారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టులో త్వరలో లేపాక్షి ఎంపోరియంను ఏర్పాటు చేస్తామని.. అదే విధంగా తిరుపతి, విశాఖ తదితర ప్రాంతాల్లోని ఎంపోరియంలను ఆధునికీకరిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని.. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి, ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలకు చేయూతనిచ్చేందుకు చర్యలు సుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ఎండీ ఆర్.పవనమూర్తి, చేనేత, జౌళి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సీఎంకు చెక్కు అందజేస్తున్న ఏపీ హెూటల్స్ అసోసియేషన్ సభ్యులు. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, తదితరులు.



శెట్టిబలిజ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ అభినందనలు తెలియజేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 23, నవంబర్ 2024 ||




ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్‌గా తేజస్వి పొడపాటి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి.

# కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ విచారణ మొదలు!

**తిరుపతి, మహానాడు:**

కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ విచారణ ప్రారంభించింది. తిరుపతి, తిరుమలలో సిట్ బృందం పర్యటించనుంది. సిట్ కోసం తిరుపతి భూదేవి కాంప్లెక్స్ లో తాత్కాలిక కార్యాలయం కేటాయించారు. కల్తీ నెయ్యి కేసుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టనుంది. విచారణ చేసి సీబీఐ డైరెక్టర్ కు నివేదిక ఇవ్వనుంది.

సిట్ బృందం నాలుగు బృందాలుగా ఏర్పడి కల్తీ నెయ్యి కేసుపై విచారణ చేస్తుంది. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ ఫుడ్స్ ను సిట్ సభ్యులు పరిశీలిస్తారు. తిరుమలలో లడ్డూ పోటు, విక్రయ కేంద్రాలు, ముడిసరుకు పరిశీలిస్తారు. లడ్డూ తయారీలో పాల్గొనే శ్రీవైష్ణవులను కూడా విచారిస్తారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక కమిషన్ చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన పొడపాటి తేజస్వినికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహచర ఎమ్మెల్యేలు,నాయకులతో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎస్టిమేట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం శాసన సభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ఐటి శాఖా మాత్యులు నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.



నరసరావుపేట నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు. అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వహించిన క్లీన్ నరసరావుపేట కార్యక్రమం గురించి ముఖ్యమంత్రికి వివరించారు. మంచినీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ముఖ్యమంత్రిని వివరించారు.



వినుకొండ నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చర్చించారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అసెంబ్లీ ఆవరణలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబుతో వారిద్దరు సమావేశమయ్యారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కూడా వారితో పాటు సీఎం చంద్రబాబును కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై ప్రధానంగా చర్చించారు. పల్నాడు జిల్లాకు చీఫ్ విప్ వంటి కీలకమైన పదవిని అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సాంస్కృతిక పునరుజ్జీవానికి నాంది పలుకుదాం..

- ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు

**అమరావతి, మహానాడు:** కనుమరుగవుతున్న సాంస్కృతిక వైభవానికి పునరుజ్జీవనం కల్పించేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ గా ప్రభుత్వం నూతనంగా నియమించిన కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ శుక్రవారం సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో చంద్రబాబును కలిసిన ఆయన తనపై నమ్మకంతో రెండోసారి ఏపీ నాటక అకాడమీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గడచిన ఐదేళ్ళ కాలంలో నాటకరంగం పూర్తిగా అంధకారంలో బతికిందని.. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక కళాకారులు, కళాసంస్థలు ఊపిరి పీల్చుకున్నాయని గుమ్మడి గోపాలకృష్ణ గుర్తుచేశారు.



కళావిహీనమైన సమాజాన్ని చైతన్యంతో మేల్కొలిపేందుకు నాటకరంగం సిద్ధంగా ఉందన్నారు. సమాజంలో ఊరూరా కళారాధన, కళార్చన కార్యక్రమాలతో శాంతిభద్రతల సమస్యలకు పరిష్కారం లభిస్తోందని.. నాటక అకాడమీ తరపున తాను చేయదలిన పలు ప్రాజెక్టుల వివరాలను గుమ్మడి గోపాలకృష్ణ సీఎంకు వివరించారు.

చంద్రబాబు స్పందిస్తూ.. కళలు విల్లసిల్లిన ప్రాంతాలే అభివృద్ధికి సూచికలుగా నిలిచాయని.. కళలు, కళాకారుల ప్రయోజనాలకు, నాటకరంగ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీనిచ్చారు. సమాజ సమస్యలపై చైతన్యంతో పాటు ప్రభుత్వం చేసే మంచిని సైతం ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాటక అకాడమీ పై ఉంటుందని.. ఆ నమ్మకం ఉండబట్టే అకాడమీ ఛైర్మన్ పదవి రెండోసారి అప్పగించినట్టు నాటక అకాడమీ ఛైర్మన్ 'గుమ్మడి' భుజం తట్టి చంద్రబాబు అభినందించారు.

# అదానీతో రేవంత్ దందాను రాహుల్ సమర్థిస్తున్నారా?

**మొదటి పేజీ తరువాయి..**

భారత దేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా మసకబారింది. అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి చాలా మంది మధ్య తరగతి మదుపర్లు నష్టపోయారు.

అదానీ ఎన్నిసార్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రయత్నించిన మేము ఆయనను రానివ్వలేదు. అదానీ మమ్మల్ని కలిసి వ్యాపారం చేస్తామని అడిగాడు. కానీ మేము ఆయనకు మర్యాద పూర్వకంగా ఛాయి తాగించి పంపించేశాం. అదానీతో ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించింది. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే ఎర్ర తివాచీలు కాంగ్రెస్ పరిచింది. కాంగ్రెస్ కు మాకు ఉన్న తేడా అదే.

అదానీ విషయంలో బడే భాయ్ ఆదేశించగానే%ొ%చోటే భాయ్ అదానీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికాడు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అదానీ సంస్థలతో రూ. 12, 400 కోట్లు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఘనంగా చెప్పుకున్నారు. 5000 కోట్లు గ్రీన్ ఎనర్జీ, 5000 కోట్లు డేటా సెంటర్, సిమెంట్ పరిశ్రమ పెట్టుబడులు ఇలా మొత్తం 12, 400 కోట్ల పెట్టుబడులు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ డిస్కంలు అదానీకి అప్పగించేందుకు ఓల్డ్ సిటీ బిల్లుల వసూళ్ల డ్రామా మొదలుపెట్టారు. అదానీకి డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు కుట్ర చేశారు.

యాదాద్రిలోని రామన్న పేటలో సిమెంట్ పరిశ్రమ వద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పట్టించుకోలేదు. ఏ మూసీ శుద్ధి అంటున్నారో అదే మూసీ సిమెంట్ ఫ్యాక్టరీ కారణంగా మురికి మాయం అవుతుందని చెప్పిన పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లుగా మమ అనిపించి అదానీకి సహకరించే పని చేశారు. పైన బడే భాయ్ ఆదేశించటంతో%ొ%.కింద చోటా భాయ్ ఆచరించాడు. దీంతో అదానీ గుండె ఉప్పొంగిపోయి స్కిల్ యూనివర్సిటీకి రూ. 100 కోట్ల విరాళం ఇచ్చాడు. ఇవన్నీ వ్యవహారాలు కూడా కుట్ర అని మేము భావిస్తున్నాం.

12, 400 కోట్లతో తెలంగాణలో అదానీ సామ్రాజ్యాన్ని తీసుకొచ్చే పని చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇంట్లో 4 గంటల పాటు అదానీ సమావేశమయ్యారు. అదానీ వ్యాపార విస్తరణ తెలంగాణలో ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్ కు తెలియదా? చిన్న కార్పొరేషన్ పదవికి కూడా కాంగ్రెస్ లో హైకమాండ్ పర్మిషన్ కావ్వాలె. మంత్రి వర్గ విస్తరణకు కూడా ఇప్పటి వరకు హైకమాండ్ పర్మిషన్ ఇవ్వలేదు. అలాంటిది అదానీ తో ఒప్పందాలకు కాంగ్రెస్ హైకమాండ్ పర్మిషన్ లేదని భావించాలా? రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ ఈ ఒప్పందాలకు మద్దతిస్తున్నాడా? చెప్పాలి.

పారిశ్రామిక వేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. నీకిది నాకది అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేకుంటే తెలియకుండా విరాళం తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశ వ్యాప్తంగా ఒకే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు%ొ%గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి%ొ%ఢిల్లీలో ఒక నీతా?

బీజేపీది డబుల్ ఇంజన్ అంటూ కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది. మరీ వాళ్లది డబుల్ స్టాండర్డ్సా అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి, ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి ఉండి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా?

తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదానీ మీద అమెరికాలో కోర్టు తీర్పు ఇవ్వగానే అదానీ తో మొత్తం వ్యాపార సంబంధాలను రద్దు చేసుకుంటున్నట్లు కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. కెన్యా రవాణా శాఖ, ఇంధన శాఖ, విద్యుత్, ఎయిర్ పోర్ట్ నిర్వహణ ఒప్పందాలను కూడా రద్దు చేసుకుంది. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటుంటారు. మరీ కెన్యా ప్రభుత్వం ఒప్పందాలు రద్దు చేసుకుంటే%ొ%మీరు ఎందుకు అదానీతో కుదిరిన ఒప్పందాలను రద్దు చేయటం లేదు?

అదానీ నుంచి ఎంత ఆశించి మీరు రూ. 12, 400 కోట్ల వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారు రాహుల్ గాంధీ గారు వెంటనే మీ ముఖ్యమంత్రి కి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలని ఆదేశించాలి. ప్రధానితో అదానీ దోస్తీని విమర్శించే రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డి గారు అదానీతో దోస్తీ చేస్తే ఎందుకు ఊరుకుంటున్నారు? అదానీతో దేశానికి నష్టమని రాహుల్ గాంధీ ఉవాచ. మరి దేశానికి నష్టమైతే తెలంగాణకు ఏ విధంగా మేలో చెప్పాలి. కాంగ్రెస్ హైకమాండ్ ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పెట్ వేశారా?

అలాగైతే కాంగ్రెస్ పరంగా అది చాలా నష్టం చేసే పనే. వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా అదానీతో ఒప్పందాలను పునసమీక్షించాలని కోరారు. స్కిల్ యూనివర్సిటీకి విరాళం సరియైనదేనని రాహుల్ గాంధీ భావిస్తున్నారా? అదానీతో ప్రధాని వ్యాపారం చేస్తున్నాడని ఆయన అవినీతి పరుడని చెబుతున్న రాహుల్ గాంధీ,, అదే అదానీతో రేవంత్ రెడ్డి వ్యాపారం చేస్తే ఆయన నీతిపరుడు ఎలా అవుతాడు? ఇదంతా రాహుల్ గాంధీకి తెలిసే జరుగుతుందని భావిస్తున్నాం. లేదంటే రేవంత్ రెడ్డి పై వెంటనే చర్యలు తీసుకోని%ొ%ఒప్పందాలను రద్దు చేసుకోవాలి.

రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే నీకది%ొ% మాకిది అని అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకోవాలి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు కూడా తిరిగి ఇచ్చేయాలి. అదానీ అవినీతి పరుడని రాహుల్ గాంధీ అంటుంటే, అలాంటి వ్యక్తి తో మీరు వ్యాపారం ఎలా చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నా. ఇది తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టటం కాదా రేవంత్ రెడ్డి చెప్పాలి.

మహారాష్ట్రలో ఎన్సీపీ చీలికలో అదానీ హస్తం ఉందని అంటారు. ఆయన రాజకీయాల్లో కూడా జోక్యం చేసుకుంటున్నారని వింటున్నాం. కోహినూర్ హోటల్ లో అదానీతో మంత్రి పొంగులేటి సమావేశం గురించి కూడా వివరణ ఇవ్వాలి. బీజేపీ వాషింగ్ మెషీన్‌లో పునీతులయ్యేందుకు అదానీతో సమావేశమయ్యారా? అదానీతో అన్ని ఒప్పందాలు రద్దు చేసుకోవాలి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వెళ్లి అదానీని గజదొంగ అంటాడు. హైదరాబాద్ కు రాగానే గజమాల వేసి స్వాగతం పలుకుతాడు. ప్రధాని, అదానీ అని రేవంత్ రెడ్డి అంటుంటాడు. మరి ఇది రేవంత్ రెడ్డి డబుల్ స్టాండర్సా. కేసీఆర్ పదేళ్లు సృష్టించిన తెలంగాణ సంపదను క్రోనీ క్యాపిటలిస్ట్ లు దోచుకునేలా చేస్తారా? అదానీపై కేసులు పెట్టాలా వద్దా? అరెస్ట్ చేయాలా వద్దా? రేవంత్ రెడ్డి చెప్పాలి. ఏ కారణం చేత అదానీతో దోస్తీ కట్టారో కూడా ప్రజలకు చెప్పాలి. దేశ ప్రతిష్ట మంటగలిసి పోతే బీజేపీ ఎందుకు స్పందించటం లేదు?

బీఆర్ఎస్ పరంగా మేము అదానీతో ఒప్పందాలు రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. కానీ మీ విధానం ఏంటో చెప్పండి. జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో మీ విధానం ఏంటి? అదానీ విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్నది బీజేపీకి సమ్మతమేనా? అదానీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీల విధానం ఒకటే అన్నట్లుగా కనిపిస్తోంది. రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణను అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు అందరూ వ్యతిరేకించారు. కానీ కాంగ్రెస్, బీజేపీ మాత్రనే నోరు విప్పలేదు. అందుకే తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేసేది బీఆర్ఎస్ మాత్రమే

అదానీ వ్యవహారంతో వీరి బంధం ఏ విధంగా గాఢంగా ఉందో తెలంగాణ ప్రజలు కూడా ఆలోచించాలి. అదానీ వ్యవహారంపై ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేస్తున్నాం. మేము లేవనెత్తిన అంశాలపై ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించాలని నేను మీడియాను విజ్ఞప్తి చేస్తున్నా. కెన్యా ప్రభుత్వం అన్ని ఒప్పందాలు రద్దు చేసుకున్నప్పుడు%ొ%తెలంగాణ ప్రభుత్వం మొత్తం ఒప్పందాలు రద్దు చేసుకోవాలని రాహుల్ గాంధీ ఎందుకు అడగటం లేదు?

బాంబుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అదానీతో కాళ్ల బేరం చేసుకున్నాడో లేదా చెప్పాలి. అది నిజం కాకపోతే నా ఆరోపణలు తప్పని రుజువు చేయాలి. పొంగులేటి ఇంటి పై ఈడీ రెయిడ్స్ జరిగి ఆరు వారాలు అవుతున్నప్పటికీ, ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఈడీ నుంచి ఒక్క మాట రాలేదు. ఎమ్మెల్యే ఫిరాయింపు విషయంలో రీజనబుల్ పిరియడ్ లోపు నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు చెప్పింది. ముఖ్యమంత్రి ఏడ పోయిన సరే సొల్లు పురాణం మాట్లాడుతూ మొరుగుతున్నాడు. ఆయన ఎంత మొరిగినా సరే మేము మాత్రం సబ్జెక్టే మాట్లాడతాం. మా ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నా. రేవంత్ రెడ్డికి దమ్ముంటే లగచర్లకు పోయి రైతులకు సమాధానం చెప్పాలి.

# కేసులు మాఫీ చేస్తామని సొమ్ము గుంజుకున్న 'వెల్లంపల్లి' అనుచరులు!

- తిరిగి ఇమ్మంటే తిరుపతిలో ఉంటే చంపుతామని బెదిరింపులు
- నేతల ముందు మొరపెట్టుకున్న బాధిత మహిళలు

**మంగళగిరి, మహానాడు:** తిరుపతి పట్టణానికి చెందిన ఇరువురు మహిళలు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతల ముందు కన్నీటి పర్యంతం అయ్యారు. మాజీ దేవదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి అనుచరులు నాగేశ్వరరావు, కృష్ణాలు తమపై ఉన్న కేసులను మాఫీ చేయిస్తామని చెప్పి సొమ్ము గుంజుకున్నారని ఆరోపించారు. రెండు విడతలుగా రూ. 6 లక్షలు, ఒక సారి 32 లక్షలు తీసుకొని తమను మోసం చేశారని ఆరోపించారు. ఆ డబ్బులు వెల్లంపల్లికి చేరాయని.. తమను తిరుపతిలో ఉంటే చంపుతామని బెదిరిస్తున్నారని.. తమకు రక్షణ కల్పించి తమకు న్యాయం చేయాలని.. తమపై అక్రమంగా పెడుతున్న కేసులను పరిశీలించి వాటిని తొలగించాలని మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, ఏపీ రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. లేదంటే తమకు చావే శరణ్యమని బోరుమన్నారు.

- అనకాపల్లి జిల్లా, ఎలమంచిలి మున్సిపాలిటీకి చెందిన మొగలపల్లి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. మున్సిపాలిటీలోని 13 వ వార్డు భవనం వీధి రోడ్డులో ఏళ్ళ నుండి ఇళ్లు నిర్మించుకొని ఉంటున్న తమ పై అప్పటి వైసీపీ ఎమ్మెల్యే రమణమూర్తి రాజు కక్ష గట్టి దేవాదాయ శాఖ భూమి ఉందని అడ్డగోలుగా గోడ నిర్మించారని తెలిపారు. దీంతో తమ వ్యాపారాలు నిలిచిపోయాయని.. తాము నష్టపోతున్నామని.. దారికి అడ్డంగా కట్టిన గోడను తొలగించి మార్గం సుగమం చేసి తమ వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా చూడాలని నేతలకు విజ్ఞప్తి చేశారు.
- అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం అప్పన్నపాలెం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తూ... గత వైసీపీ పాలనలో తమ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అక్రమంగా తమపై కేసులు పెట్టించిందని.. ఆ కేసులతో ఇబ్బందులు పడుతున్నామని.. చదువులు, ఉద్యోగాలు చేసుకునేవారికి ఎంతో ఇబ్బందిగా మారిందని.. దయచేసి తమపై పెట్టిన అక్రమ కేసులను తొలగించేలా చూడాలని నేతలకు వారు విజ్ఞప్తి చేశారు.
- గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందని.. నిజమైన పేదలకు ఎక్కడే కాని ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని.. ఎస్సీ మాదిగ కులస్తులకు ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాలను వైసీపీ నాయకులు వారి బినామీల పేరు పెట్టుకొని కొట్టేశారని.. వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన పట్టాలను రద్దు చేసి నిజమైన పేదలకు మేలు చేయాలని.. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మండాది గ్రామానికి చెందిన వంకాయలపాటి యోహాను విజ్ఞప్తి చేశారు.



- ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు మండలం పటెంపాడు గ్రామానికి చెందిన కిలారు సూర్య పవన్ కుమార్ విజ్ఞప్తి చేస్తూ.. తనకు పడాల్సిన పంట నష్టపరిహారం మరొకరికి ఖాతాలో వేశారని.. దానిపై అధికారులను అడిగితే సమాధానం చెప్పకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని.. తన రావాల్సిన పంట నష్టపరిహారం తనకు ఇప్పించాలని పవన్ కుమార్ నేతలకు విజ్ఞప్తి చేశారు.
- ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం, ఏపిగుంట గ్రామానికి చెందిన కోరుకొండ రాజారమణి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త టీడీపీలో తిరగడంతో తన భర్త మీద ఉన్న పొలాన్ని వైసీపీ నేతలు, అధికారులు కుమ్మక్కై మరో మహిళ పేరుమీద ఆన్ లైన్ చేశారని.. దాన్ని రద్దు చేసి తమ భూమిని తనకు ఆన్ లైన్ చేయాలని ఆమె నేతలకు విజ్ఞప్తి చేశారు.
- అదే మండలం ఏపీ గుంట గ్రామంలో ప్రభుత్వ భూమికి అక్రమ పద్ధతిలో పట్టా పొంది పలువురు బీసీ, ఓసీలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధిస్తున్న చవ్వా సూర్య కృష్ణవేణి, గుంటూరు జిల్లాకు చెందిన యరిచర్ల వీరయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ పట్టాను రద్దు చేసి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ఆ గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- అనకాపల్లి జిల్లా, అచ్చుతాపురానికి చెందిన పలువురు గ్రామస్తులు విన్నవించుకొంటూ.. తగ గ్రామ రామాలయానికి సంబంధించిన ఆలయ ప్రాంగణం అక్రమణకు గురైందని.. అక్రమణ దారుల నుండి భూమిని విడిపించాలని నేతలకు వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా దోర్నాల మండలం, చిన్నదోర్నాల గ్రామానికి చెందిన ఏదుల శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన శ్మశాన వాటిన పనులకు సంబంధించి నేటికి బిల్లులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని.. తమ సమస్యను పరిష్కరించి బిల్లులు అందేలా దూడాలి నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం శ్రీరామపురానికి చెందిన పలువురు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెంబర్ 208 లో గత వైసీపీ ప్రభుత్వం తమ గ్రామంలో వేరే ఊరికి చెందిన వారికి ఇళ్ల స్థలాలను కేటాయించిందని.. ఆ స్థలంలో ఎవరూ ఇళ్లు కట్టుకోలేదని.. వారికి రద్దు చేసి తమ ఊరి గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం ఇచ్చి అభ్యర్థించారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

- కష్టపడ్డ వారికి గుర్తింపునివ్వడంలో బాబు గారే సాటి
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:**

నేటి యువత సెటిల్డ్ లైఫ్ వైపు చూస్తోంది. సాఫ్ట్ వేర్ వైపే కాదు సమాజం పైనా బాధ్యత కలిగి ఉండాలి. ఒక విజన్ ఉన్న యువత ప్రజా జీవితం లోకి వస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్‌గా శ్రీమతి తేజస్వి పొడపాటి బాధ్యతలు స్వీకరిస్తున్న కార్యక్రమం విజయవాడలోని స్థానిక పున్నమి ఘాట్ లో గల హరిత రిసార్ట్స్ లో శుక్రవారం జరిగింది. ఆ కార్యక్రమంలో పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, మిగిలిన అన్ని వర్గాలకు స్ఫూర్తి కలిగించేలా ఉండాలని సూచించారు. సమాజం గురించి ఆలోచిస్తూ నలుగురి క్షేమం కోసం పనిచేసే యువత ఉన్నప్పుడు వంతెనలు, రహదారుల నిర్మాణం వంటి అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతుందని తెలిపారు. ఉదాహరణకు వైసిపి గత ఐదేళ్ల పాలన ఒకసారి పరిశీలిస్తే మంత్రులందరూ ఎక్కడున్నారో కూడా ఎవరికి తెలియని పరిస్థితి ఉందని, ఫలితంగా రాష్ట్రంలో అభివృద్ధి సన్నగిల్లిందని అన్నారు.

కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వారికి, యువతకు అవకాశం కల్పిస్తూ, ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి ఈ సందర్భంగా పెమ్మసాని గారు ధన్యవాదాలు తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి అవకాశం కల్పిస్తే మరింత ఉత్సాహంగా పనిచేయగలరని బాబు గారు మరోసారి రుజువు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144